

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 2 సెప్టెంబర్ 2024 13 పేజీలు


# జోరు వాన..



నర్మాల వద్ద మత్తడి దూకుతున్న ఎగువ మానేరు జలాశయం



మత్తడి దూకుతున్న కొత్తపల్లి చెరువు....

- ఎడతెరపి లేకుండా వాన..
- పొంగిపొర్లుతున్న వాగులు...
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- గ్రామాల మధ్య రాకపోకలు బంద్
- నీట మునిగిన పంట పొలాలు
- పిడుగు పడి రైతు మృతి
- విద్యుత్‌ఘాతంతో మహిళ మృతి
- నిండుతున్న జలాశయాలు
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అధికారుల హెచ్చరిక



ఎల్లంపల్లి గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల



ఇల్లందకుంటలో రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు...

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుంది. ఈ వర్షాకాలంలో గత రెండు రోజుల నుండి భారీగా వర్షం కురువడంతో పలు గ్రామాలలో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో రోడ్లపై, బ్రిడ్జిల పై నుండి నీళ్లు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రైతులు సాగు చేసిన వరి పంట నీట మునిగింది. భారీ వర్షాలకు వరదలు రావడంతో రహదారులు కొట్టుకపోయి గ్రామల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామాల్లో వర్షాలకు ఇల్లు కూలడం జరిగింది. భారీ వర్షాలకు పిడుగుపాటుతో వ్యక్తి మృతి చెందాడు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, ఇళ్ళను ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించి తగు జాగ్రత్తలు చేపట్టుతున్నారు.

వివరాలు లోపలి పేజీల్లో



వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న జగిత్యాల జిల్లా కలెక్టర్



వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పి



భాదిత వృద్ధురాలును పరామర్శిస్తున్న విప్ ఆది శ్రీనివాస్



విద్యుదఘాతంతో మృతి చెందిన మహిళ



నక్కల వాగులో గల్లంతైన కారోబార్



పిడుగుపాటుకు మృతిచెందిన రైతు



కాల్వ శ్రీరాంపూర్‌లో నీట మునిగిన పంట పొలాలు..

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా 2లో

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు
- రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- లోయర్ మానేరు డ్యాంను పరిశీలించిన మంత్రి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



భారీ వర్షాల వలన ప్రాణ, ఆస్తి నష్టం కాకుండా 2లో

## ముందస్తు చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి






# రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలో భారీ వర్షాలు కూరు స్తున్నాయి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని...అధికారులు ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ లో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ ,మేడిపల్లి సత్యం లతో కలిసి లోయర్ మా డ్యాంను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించినారు. ఈ సంధర్భంగా మంత్రి మాట్లాడుతూ గత కొంత కాలంగా చెరువులు, కుంటలు నిండలేదని ఆందోళన పడుతున్న నేపథ్యంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు , చెరువులు, కుంటలు నిండుతున్నాయి.మరో



రెండు రోజులు పాటు వర్షాలు ఉన్నాయి.జిల్లాలో పునరావాస కేంద్రాలకు తరలించెంత ఇళ్లలో నుండి ప్రజలను ఖాళీ చేసే పరిస్థితి ఎక్కడ లేదు.ప్రాణ నష్టం ఎక్కడ లేదని అన్నారు.ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో మొదలైంది.. ఎల్ఎండి లో 24 టీఎంసీ లకు ప్రస్తుతం 14 టిఎంసి ల ఉన్నాయి. మిడ్ మానేరు కు మోయ తుమ్మెద వాగు , మూల వాగు నుండి వరద వస్తుంది.ఎల్లంపల్లి నుండి రోజువారీగా ఇప్పటికే నీటి విడుదల జరుగుతుంది.మిడ్ మానేరు ,లోయర్ మానేరు , రంగ నాయక సాగర్ ,మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు ప్రాజెక్ట్ లో నింపుకునే విధంగా వర్షాలు పడ్డాయి..అటు కిందికి కోదాడ వరకు నీళ్ళు అందించవచ్చని అన్నారు.కరీంనగర్ తో పాటు ఇతర మున్సిపాలిటీ లలో ఎక్కడ లోతట్టు ప్రాంతాల్లో నీళ్ళు ఇళ్లల్లోకి వచ్చిన పరిస్థితి ఎక్కడ లేదు..అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం.అందరూ అధికారులు క్షేత్ర స్థాయిలో వారు కేంద్రాల్లో నిరంతరం పని చేస్తున్నారని అన్నారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,ఇతర అధికారులు ఉన్నారు.

## భారీ వర్షాల వలన ప్రాణ, ఆస్తి నష్టం కాకుండా

# ముందస్తు చర్యలు చేపట్టాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా రేపటి వరకు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపధ్యంలో చేపట్టిన సహాయ పునరావాస కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్.పీ లతో నేడు రాష్ట్ర సచివాలయంనుండి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ డా. జితేందర్ లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని జిల్లా కలెక్టర్లకు తగు సూచనలను అందచేశారు. మున్సిపల్, వైద్య ఆరోగ్య, నీటి పారుదల, రెవిన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్, జీహెచ్ఎంసీ, జలమండలి, ట్రాన్స్కో తదితర శాఖల అధికారులు కూడా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్బంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గతకొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఏర్పడే ఉపద్రవాన్ని ముందస్తుగా ఎదురుర్కొనేందుకు చేపట్టిన చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం కలుగ కుండా కాపాడగలిగామని పేర్కొన్నారు. గోదావరీ, కృష్ణా నదులతో పాటు పలు వాగుల ద్వారా వచ్చే వరదను ఎప్పటి కప్పుడు అంచనా వేసి పకడ్బందీగా నీటిని వదలడం వల్ల పెద్దగా చెరువులు, కుంటలకు పెద్దగా నష్టం వాటిల్లలేదని అన్నారు. . అయినప్పటికీ, రాష్ట్రంలో అన్ని చెరువులు పూర్తి స్థాయిలో నిండి, మరింత వరద వస్తే తెగే ప్రమాదమున్నందున, అప్రమత్తంగా ఉండి ముందు జాగ్రత చర్యలను తీసుకోవాలని సూచించారు. ప్రాధానంగా మెహబూబాబాద్, ములుగు, సూర్యాపేట, భద్రాద్రీ కొత్తగూడెం , ఖమ్మం జిల్లాలో వరదలు, వర్షాల ప్రభావం అధికంగా ఉండి నీటిలో చిక్కుకున్న పలువురు గ్రామీణులను సురక్షితంగా కాపాడ గలిగామని చెప్పారు. అయినప్పటికీ, ఏడెనిమిది మంది మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిస్థితుల తీవ్రత దృష్ట్యా అన్ని స్థాయిల అధికారులు, సిబ్బందికి సెలవుల మంజూరు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను కోరారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, జిల్లాల్లోని అన్ని చెరువులు, కుంటలు, కాలువలపై గట్టి నిఘా ఉంచి అవి తెగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 85 చెరువులు, కుంటలు, కాలువలకు గండ్లు పడ్డాయని ప్రాథమిక సమాచారం అందిందని అన్నారు. వరద తీవ్రత అధికంగా ప్రాంతాలకు %చీణ=ఖీ , ఛాణ=ఖీ% బృందాలతోపాటు, కావాల్సిన సహాయ సహకారాలను హైదరాబాద్ నుండి అందిస్తున్నామని, ఇందుకు గాను రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఓపెన్ చేశామని తెలిపారు. ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించడంలో జిల్లా కలెక్టర్లు చేపట్టిన ముందు జాగ్రత చర్యలు సఫలీ కృతమయ్యాయని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 45 పునరావాస కేంద్రాలను తెరచి, వాటిలోకి 2500 మందికి పైగా తరలించామని వెల్లడించారు. పాత భవనాలు, ఇళ్ల వద్ద నిఘా ఉంచాలని, అవి వర్షాలకు కూలే ప్రమాదం ఉన్నందున వాటిని కాళీ చేయించాలని తెలిపారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, తెలంగాణా స్పెషల్ పోలీస్ ఆధ్వర్యంలో 26 ప్లాటూన్ ల రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. . కరీంనగర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిఆర్ఓ పవన్ కుమార్ ,ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలి.

**- వరద నీరు ప్రవహిస్తున్న రోడ్లపై ప్రయాణాలు చేయవద్దు - రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- కోనరావుపేట మండలం లో పర్యటించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్యకోనరావుపేట**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అధికారులు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. వరద నీరు ప్రవహిస్తున్న రోడ్లపై ప్రయాణికులు రాకపోకలు సాగించవద్దని ఆయన సూచించారు. ఆదివారం కోనరావుపేట మండలంలో నిమ్మపల్లి నుండి మరిమడ్ల, నిజామాబాద్ నుండి మామిడిపెల్లి గ్రామాల్లో రహదారుల మీద ప్రవహిస్తున్న వాగులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రయాణికులను వాగులు ప్రవహిస్తున్న రహదారిపై రాకపోకలు సాగించకుండా చూడాలని అన్నారు. వాగుల వద్ద



బారికేడ్లను ఏర్పాటు చేసి వాచర్ ను నియమించామని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి వాచర్ గా వ్యవహరిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని సిబ్బందికి సూచించారు. స్థానిక అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జిల్లా పరిధిలోని ప్రయాణికులు రోడ్లపై ప్రవహిస్తున్న వాగులు దాటడానికి ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయితీ, మున్సిపల్ విభాగాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమస్యలు ఉంటే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9398684240 కు ఫోన్ చేసి సంప్రదించాలని, అన్ని మండల కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఈ పర్యటనలో జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డీఎల్ పీఓ రాజు, వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, కోనరావుపేట తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు,చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్,సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## మంత్రి బట్టి విక్రమార్కమాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిఆర్ఎస్ పై కాంగ్రెస్ మంత్రులు బట్టి విక్రమార్క, శ్రీదర్ బాబు, పొన్నం ప్రభాకర్ కేసిఆర్ పై చేసిన ఆరోపణలు దురదృష్ట కరం..కెసిఆర్ ప్రజల్లో వస్తారట ఏ ముఖం పెట్టుకొని వస్తారు అని మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు..దీనిని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెసోళ్ల పని ఎట్లా ఉన్నదంటే నవ్విపోదురుగాక నాకేంటి సిగ్గు అన్నట్లు ఉంది. మేము చెప్పింది చెప్పినట్లే చేస్తాం అని మాట్లాడిండు మల్లు భట్టి విక్రమార్క గారు.. ప్రజలు ఇవన్నీ వింటున్నారా ఆలోచిస్తున్నారు. మీరు చెప్పిన మాటలు ప్రజలు మరచి పోయారనుకుంటున్నరా అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్ని అబద్ధాలు మాట్లాడిండ్రు..420 హామీలల్లో ఒకే ఒక రుణ మాఫీ చేశాం అన్నారు పూర్తి స్థాయిలో జరగలేదని అన్నారు.22 లక్షల పై చిలుకు రైతులకు రుణ మాఫీ చేసి, గొప్పలు చెప్పుకొంటున్నారు. ఏ గ్రామంలోనైన మీరు ఇచ్చిన రుణమాఫీ పూర్తి స్థాయి లో జరిగిందా..,? అని ప్రశ్నించారు. కెసిఆర్ చెప్పినవి, చెప్పనివి ఎన్నో హామీలు నెరవేర్చాలని కొప్పుల ఈశ్వర్ అన్నారు.నిన్న మల్లు భట్టి విక్రమార్క పర్యటించింది సింగరేణి ప్రాంతమే కదా. మీ హయాం లో పోగొట్టిన డిపెండెంట్ ఉద్యోగాలు ఎవరు తీసుకొచ్చింది కెసిఆర్ కాదా..పెద్దపల్లి సింగరేణి ప్రాంతానికి వెళ్లి కెసిఆర్ ఏం చేసిండ్రు అని మాట్లాడుతారా..! సింగరేణిలో కూడా అడగకుండా నే కార్మికులకు కేసిఆర్ న్యాయము చేశారు అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలలో పిల్లలు పురుగుల అన్నం తింటున్నామని ఏడుస్తున్నారు..! కెసిఆర్ పాలనలో రెసిడెన్షియల్ స్కూల్ ఎలా ఉండే ఇప్పుడు ఉన్నాయి.. ఈ రోజు వరకు గురుకుల పాఠశాలలో 37 మంది విద్యార్థులు మృతి చెందారు..!ఇంకా సిగ్గులేకుండా కెసిఆర్ పై విమర్శలా.. అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అని అన్నారు.కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో కొద్ది రోజులలో ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు..మంత్రి బట్టి విక్రమార్క జాగ్రత్తగా మాట్లాడాలన్నారు. ధరణి నీ దమ్ముంటే రద్దు చేయండి అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను వెంటనే పునరుద్ధరించాలి

**- తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ**

**సూర్య మెట్‌పల్లి:-**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఆదివారం ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.పి ఎఫ్ ఆర్ డి ఏ 2023ను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సుమారు రెండు లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకు గొడ్డలి పెట్టుగా మారిన నూతన పెన్షన్ విధానం ఎవరికి ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచి తమ వాగ్దానాన్ని నెరవేర్చుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం ఆర్డీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా ఎంప్లాయ్స్ నాయకులు తీరుకోవెల శ్యామ్ సుందర్, గాదె నర్సింగ్ రావు, షేక్ తాహేర్, కల్లూరి నరేష్, పిట్టల రాజేందర్, లోని కిష్టయ్య,రాజు జాదవ్, తాడురి యాదగిరి, రంగుల లక్ష్మి నర్సయ్య, చిలువేరి రాజ్ పాల్, రాజు, వేణు, గుంటుక సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మానకొండూరులో దంచి కొడుతున్న వర్షాలు

- మండల ప్రజలలు అప్రమత్తంగా ఉండాలి - శిథిలా వ్యవస్థలో ఇండ్లలో ఉండకూడదు
- తప్పని సరి అయితే తప్ప ఇండ్లనుండి బయటికి ఎవ్వరు వెళ్ళకూడదు
- తహశీల్దార్ రాజేశ్వరి మండల ప్రజలకు సూచన

సూర్య మానకొండూర్ :



మానకొండూరు మండలం వెల్ది-లింగపూర్ శివారు లో రోడ్డుపై ఉన్న కల్వర్టు పైనుంచి నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని మానకొండూరు తహశీల్దార్ రాజేశ్వరి తెలిపారు. నిన్నటి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి, ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీటి ప్రవాహానికి తోడై కల్వర్టు మీదుగా భారీ స్థాయిలో నీరు ప్రవహిస్తున్నదన్నారు. వెల్ది గ్రామానికి ఇరువైపులా కల్వర్టులు ఉండడంతో వెల్ది గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయని గ్రామస్తులు తెలిపారు.బంగాల ఖాతంలో ఏర్పడిన అల్పఫిడన ప్రభావంతో శనివారం అర్ధ రాత్రి నుండి భారీగా కురుస్తున్న వర్షంవల్ల వాగులు వంకలు, చెరువులు, కుంటలు, మత్తల్లు, పొంగి పొర్లుతున్నందున మండల ప్రజలు ప్రమాదలకు గురికాకుండా ఉండేందుకు ప్రజలంతా అలార్ట్ గా ఉండాలని స్థానిక తహశీల్దార్ రాజేశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎవ్వరు కూలిపోయే ఇండ్లల్లో, శిదిలావస్థలో ఉన్నఇండ్లలో నివషిస్తున్న వారు ఎవ్వరైనా సరే రాబోయే మూడు నాలుగు రోజులు భారీగా వర్షపాతం కురుస్తుందని వాతావరణ శాఖ నుండి సమాచారం ఉందన్నారు.మండల ప్రజలు అందరు అలార్ట్ గా ఉండాలని,అవసరమైతే తప్ప ఎవ్వరు బయటికి వెళ్ళకూడదన్నారు. కరంట్ వైర్లు స్థంబాలు, చెట్లు వర్షం కురుస్తున్న సమయంలో వాటికీ దూరంగా ఉండాలని సూచించారు.

## మత్తడి దాటుతుండగా కొట్టుకపోయిన బైక్

సూర్య శంకరపట్నం

మండల పరిధిలోని అంబాల పూర్ వెళ్లే దారిలో మత్తడి దాటుతుండగా బైక్ కొట్టుకపోయిన సంఘటన ఆదివారం చోటుచేసుకు. వివరాలు లోకి వెళితే అంబాల్ పూర్ గ్రామానికి చెందిన సముద్రాల శ్రీనివాస్ కొడుకు సముద్రాల రాహుల్ బైక్ తీసుకొని తన కేశవపట్నం వచ్చి మరి నా నమ్మను తో తిరిగి అంబాలాపూర్ వెళుతుండగా కేశవపట్నం చెరువులకు వెళ్లే మత్తడి దాటే సమయంలో బైక్ అదుపుతప్పి కొట్టుకపోయింది. బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు ప్రమాదం తప్పి సురక్షితంగా ఇంటికి వెళ్లారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- వొడితల ప్రణవ్ బాబు

సూర్య హుజురాబాద్



వాతావరణ మార్పుల మూలంగా కురుస్తున్న భారీ వర్షాల తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. విపత్తు పరిస్థితులు ఉంటే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. భారీ వర్షాలు తగ్గేంతవరకు రైతులు పొలాల వద్దకు వెళ్ళకండని సూచించారు. సంబంధిత మండల అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. హుజురా బాద్ నియోజకవర్గ అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారం తాను తెలుసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో పత్రులను (పోస్టర్స్) విడుదల

సూర్య కరీంనగర్ టౌన్



అసోసియేషన్ ఆఫ్ అలెన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 137- కరీంనగర్ తరపున ప్రతి సంవత్సరం తరహా మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో పత్రులను (పోస్టర్స్) ని విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజల్లో అవగాహన పెంచి మట్టి గణపతులను పూజించే విధంగా సుమారు 200 మట్టి గణపతులను అలయన్స్ క్లబ్ మెంబర్స్ కి మరియు ఆసక్తి ఉన్నవారికి పంచడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్(%ఖాూ%) తో తయారు చేయబడిన విగ్రహాలు వాడడం వలన జరుగు అనర్ధాలను తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమము నందు జిల్లా గవర్నర్ చరమల వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎలగందులు శ్రీనివాస్, కోలా అన్నారెడ్డి, శ్రీనివాస్ గాంధీ, మహేష్, పులాస శ్యామ్, సోమవారపు వెంకన్న, పండుగ నాగరాజు, ఈద కుమారస్వామి, నాగేశ్వర్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, సి.ఏ.విజయ్, అనురాధ, కట్కూరి సుధాకర్, వాసుదేవ సిబ్బందులు పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

సూర్య మానకొండూర్ :



మానకొండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన మద్రి ఓదెలు యాదవ్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గసిగంటి సంపత్ పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోడ వినోద్ కుమార్, బోడ అశోక్,రామగిరి రాజు, మోదుంపల్లి సాగర్, మోదుంపల్లి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళకు సాయం అందించిన అగ్నిమాపక సిబ్బంది

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మెరుగు కొమరమ్మ ఇంట్లోకి వరద నీరు రావడంతో ఒంటరిగా ఉన్న మహిళకు ఏం చేయాలో అర్థం కాకపోవడంతో హుజురాబాద్ అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ ద్వారా సమాచారం అందించి సాయం కోరింది. స్పందించిన సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి ఇంట్లో నుంచి నీటిని బయటకు పంపించి మహిళకు సాయం అందించారు. దీంతో గ్రామస్తులతో అగ్ని మాపక సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మెన్ సురేందర్, ప్రభాకర్, అనిల్ కుమార్, అశోక్, సంపత్, రాజయ్య లు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

- కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

సెప్టెంబర్ రెండవ వ తేదీ (సోమవారం) కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగద్దు అనే ఉద్దేశంతో పాటు జిల్లా యంత్రాంగం అంతా సహాయక చర్యలలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని, వచ్చే సోమవారం ప్రజావాణి యాదవిధిగా కొనసాగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## అధికారులంతా అప్రమత్తంగా ఉండండి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

సూర్య, హుజురాబాద్



అల్పపీడన ప్రభావం వల్ల శనివారం నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రమాదం కలగకుండా ఉండేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తో ఫోన్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించినందున హుజురాబాద్ నియోజకవర్గంలో ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయని, వాటిపట్ల మున్సిపల్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.హుజురాబాద్ లోని 17వ వార్డు ఇప్పటికే జలమయం అయిందని, వెంటనే ఈ ప్రాంతాలకు సహాయక చర్యలు అందించాలని అన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆయన కోరారు. వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లే రైతులు సైతం చాలా జాగ్రత్తగా ఉండాలని, మోటార్లు ఆన్ చేసేటప్పుడు తడిచేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పెద్ద నష్టం వాటిల్లిన సందర్భంలో తనకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## విశ్వబ్రాహ్మణల ఉన్నతికి కృషి చేస్తా

- రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూధనా చారి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



విశ్వబ్రాహ్మణుల ఉన్నతికి కృషి చేస్తానని రాష్ట్ర తొలి స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి అన్నారు. కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రజతోత్సవ ప్రారంభ వేడుకలు, కమ్యూనిటీ హాల్ ప్రారంభం, సర్వసభ్య సమావేశం ఆదివారం కరీంనగర్ మండలం మొగ్దుంపూర్‌లో నిర్మించిన వోపా ప్రొఫెషర్ జయశంకర్ సార్ కమ్యూనిటి హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమాల్లో విశిష్ఠ అతిధిగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు తమ కులవృత్తుల్లో కూడ రానించాలన్నారు. విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని, నిరుపేదలైన వారికి ఆర్థిక సహయాన్ని అందించాలన్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు కేటాయించడంతోపాటు విశ్వబ్రాహ్మణ పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించాలన్నారు. వోపా రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల పేద విద్యార్థులకు ప్రభుత్వ ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లో విశ్వబ్రాహ్మణ కమ్యూనిటి హాల్‌లతోపాటు వసతి భవనాలు నిర్మించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వోపా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మధన్‌మోహన్ ఆచార్య, మొగ్దుంపూర్ విశ్వబ్రాహ్మణ కాలనీ అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, రాష్ట్ర వోపా సభ్యులు సింహరాజు కోదండరాములు, వోపా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల హరిహరా చారి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వంగల రమేష్‌తోపాటు నాయకులు బండ్ల శివప్రసాద్, శ్రీరామోజు రవీంద్రచారి, మంచిర్యాల బ్రహ్మం. కడార్ల రవీందర్, కడార్ల శివప్రసాద్, చించపల్లి తిరుమల చారి, లక్ష్మయ్య, తిప్పారపు శ్రీనివాస్ పాల్గోన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు పెన్షనర్ల నిరసన

సూర్య, హుజురాబాద్



సిపిఎస్ పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఆదివారం హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయం ముందు పెన్షనర్లు నిరసన తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగుల కోర్కెలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఎండి. మునీరుద్దీన్, మండల వీరస్వామి, పరాంకుశం సనత్ కుమార్, గొట్టే జమదగ్ని పాల్గొన్నారు.

## ఎడతెరపి లేకుండా వాన పొంగిపొర్లుతున్న వాగులు

సూర్య సైదాపూర్



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లో శనివారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. ఎక్కడ చూసినా వాగులు పొంగిపొర్లుతున్నాయి. అనేక ప్రాంతాల్లో బ్రిడ్జిల పై నుండి నీళ్లు పొర్లుతున్నాయి. లోటట్టు ప్రాంతాలు అవుతున్నాయి. దీంతో మండలంలో రైతులు విస్తారంగా సాగు చేసే వరి పంట నీట మునిగింది. గతంలో ఎన్నడు లేని విధంగా వర్షాకాలం సీజన్‌లో గత రెండు రోజుల నుండి వర్షం కురియడంతో ఎగ్లాస్పూర్,సోమారం,సైదాపూర్,జాగిరిపల్లి ఘనపూర్ పలు గ్రామాలలో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. దీంతో సోమారం ఊరు పక్కన,ఆదర్శ పాఠశాల సమీపంలోని పెద్దవెల్లి వాగు ఏమైంది నీటి ఉధృతి మరింత పెరిగింది. నీటి ఉధృతి వాగుపై పెరిగితే సోమారం నుంచి ఎగ్లాస్పూర్,వెన్నంపల్లి,మొలంగూర్ వైపు వాహనాలు వెళ్లే అవకాశం ఉండదు. సాయంత్రం ఎస్సై జన్ను ఆరోగ్యం సిబ్బందితో వెళ్లి పెద్దవెల్లి వాగు పరిశీలించారు. వాహనదారులను అప్రమత్తం చేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు అని గ్రామస్తులకు సూచించారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎంపీడీవో

సూర్య బోయినపల్లి.



ఏకదటిగా కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలను ఎక్కడ అయితే వర్షమునకు ఇల్లు శిథిలావస్థకు చేరిన వాటిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శి లకు తెలిపరు. ఎంపీడీవో భీమ జయశీల ఆదివారం బోయినిపల్లి వాగు,విలాసాగర్ గ్రామలతో పాటు స్తంభంపల్లి వదల గంజీ వాగు తాత్కాలిక మట్టి రోడ్డు తెగిపోవడంతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఎంపీఓ శ్రీధర్, కార్యదర్శి లు ఉన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

సోమవారం 2 సెప్టెంబర్ 2024




# జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు, పొంగిపొర్లుతున్న వాగులు

**- పలు ప్రాంతాల్లో రాకపోకలు బంద్**

**- అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరిన జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా వ్యాప్తంగా గత 24 గంటల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రం నుండి కోరుట్ల, ధర్మపురి, రాయికల్ మండలాలతో పాటు పలు గ్రామాలకు వెళ్లే దారుల్లో ఉన్న రోడ్ డ్యామ్‌లు, కల్వర్టులు, వరద ప్రభావానికి లోనై నీటిలో మునిగిపోయాయి. ఆయా ప్రాంతాలకు వెళ్లే దారులు వరద దిగ్బంధనంతో ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో తీసుకోవాల్సిన సహాయక చర్యల గురించి అధికారులకు వివరించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం కురుస్తున వర్షాలు దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి, సత్య ప్రసాద్ సూచించారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయని ప్రమాదకరంగా ఉన్న చెరువులు,కుంటలు వద్దకు పిల్లలు, యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దు అని అన్నారు. చెరువుల వద్ద వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ డయల్ నెంబం 1804257620 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని. వర్షాల దృష్ట్యా కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ రాంబాబు, కోరుట్ల, ఆర్డిఓ ఆనంద్ కుమార్, డిఆర్డిఏ, రఘువరన్ మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ శాఖ. వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించాలి

**- టీ ఉద్యోగుల జేపీసీ పెన్షన్ విద్రోహ దిన నిరసనలు**

**సూర్య జగిత్యాల**




సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ భోగ శశిధర్, సెక్రెటరీ జనరల్ గంగుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిరసన కార్యాక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల భాద్యుల తో కలసి సిపిఎస్ కు వ్యతిరేకంగా పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ, నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లే కార్డులతో జిల్లా కేంద్రంలోని మిని స్టేడియం నుండి ర్యాలీగా బయలుదేరి తహసీల్ చౌరాస్తా వరకు వందలాది మందితో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. నిరసన కార్యక్రమంనకు మద్దతుగా ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ. జిల్లా కార్యదర్శి మామిడి రమేష్,టి.ఎన్.జీ.ఓ జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి, ట్రైసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి వకీల్, కోశాధికారి చెలుకల కృష్ణ, టీ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, పెన్షనర్స్ నేతలు పి.హన్మంత్ రెడ్డి,గౌరిశెట్టి విశ్వనాథం, ఎం.డి.యాకూబ్, టి.జీ.ఓ నాయకులు కందుకూరి రవి బాబు,గణేష్, రాజేందర్ రెడ్డి,నాల్గవ తరగతి సంఘ అద్యక్షులు చంద్రయ్య, ఖాన్, సిపిఎస్.యూ అధ్యక్షులు గంగాధరి మహేష్, సర్వ సతీష్, మ్యాన పవన్, మహేష్, నాయకులు, రవిందర్, మధుకర్, గణేష్, అత్తినేని శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు అమర్నాథ్ రెడ్డి ఆనంద్ రావ్,మచ్చ శంకర్, గంగనర్సయ్య, భోగ రమేష్, తుంగూరి సురేష్, జితేందర్,గంగాధర్, భైరం హరికిరణ్, డా.సంతోష్, శ్రీనివాస్, పూర్ణచందర్, ఆనంద్, రాజ కుమార్, అశోక్ కుమార్, ముజాహిద్ ఖాన్, సంతోష్ నసీరుద్దీన్, తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ భాగస్వామ్య సంఘాల నాయకులు ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి ని భావితరాలకు అందించాలి

**సూర్య,రాయికల్**



భారతీయ సంస్కృతిని సనాతన ధర్మాన్ని భావితరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదనివేద సంస్కృత పండితులు కుప్పా శ్రీనివాస శాస్త్రి అన్నారు. బ్రాహ్మణసంక్షేమవేదిక ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సాయి త్రిశక్తి పీఠం ఉప్పల్ హైదరాబాద్ లో నిర్వహించిన శ్రీ గురుభ్యోనమః కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యారంగం లో సేవలు అందిస్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయుల తో పాటు,జగిత్యాల జిల్లా రాయికల్ బాలుర ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ ను ఘనంగా సన్మానించారు. అనంతరం బిర్లామందిర్ ప్రధాన అర్చకులు యం.లక్ష్మీనరసింహాచార్యులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు అత్యున్నత గౌరవం ఉందని,దానిని నిలుపుకోవడానికి ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేయాలని కోరారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాసులు,ప్రధానకార్యదర్శి మోహన్ కుమార్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

**సూర్యమల్యాల**



మల్యాల మండలంలోని మద్దుట్ల రామన్నపేట నూకపల్లి మల్యాల తాటిపల్లి మ్యాడంపల్లి వివిధ గ్రామాల్లో శనివారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ జలదిగ్బంధమై కు పోకులకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి అన్నారు ఆదివారంఓబులాపూర్ రామన్నపేట నూక పల్లి గ్రామాల్లో పర్యటించి పొంగిపొర్లుతున్న ఒర్రెలు ను పరిశీలించారుఅనంతరం ఎవరు కూడా నీటి ప్రవాహంలో అవతలి ఒడ్డుకు దాటకుండా ప్రత్యేక చర్యలను చేపట్టాలని అధికారులకు సూచించారు అధికారులంతా అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తమ దృష్టికి ఉన్న తీసుకురావాలని తెలిపారు రానున్న రెండు రోజుల్లో అతి భారీ వర్షాలు ఉన్నందున ఇండ్లలోనుండి ఎవరు కూడా బయటకు రావద్దని కోరారు రోడ్లు కోతకు గురై ప్రమాదాలు జరిగే అవసరం ఉన్నందున ఎవరు కూడా ప్రవహిస్తున్న నీటిలో ప్రయాణించకూడదు అన్నారు మండల యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పూర్తి వివరాలు తెలుపాలని అధికారులకు సూచించారు వీరి వెంట ఎంపీడీవో స్వాతి ఎంపీ ఓ ప్రవీణ్ ఆర్ఐ తిరుపతి పంచాయతీ కార్యదర్శి రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల రూరల్ మండలం హైదర్పల్లి గ్రామానికి చెందిన దారుకోట మల్లమ్మ మెదడు సంబంధిత సమస్యతో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ గంగాధర్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకు వెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు హైదరాబాదులో ఆదివారం అందజేశారు.

## నేడు ప్రజావాణి రద్దు

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్‌లో సోమవారం నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగద్దు అనే ఉద్దేశంతో పాటు జిల్లా యంత్రాంగం అంతా సహాయక చర్యలలో నిమగ్నం అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి ఎవరూ రావద్దని, వచ్చే సోమవారం ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ వెల్లడించారు.

## వరద ప్రాంతాలను సందర్శించిన అదనపు కలెక్టర్

**సూర్య,రాయికల్**



గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాయికల్ మండలంలోని వరద ప్రాంతాలను జగిత్యాల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. రాంబాబు ఆదివారం సందర్శించారు. మండలంలోని మైతాపూర్, రాయికల్, ఇటిక్యాల్, మూటపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించి, రాయికల్ పెద్ద చెరువును సందర్శించారు. అదేవిధంగా మహితాపూర్ నుండి అయోధ్యకు వెళ్లే బైపాస్ కల్వర్టు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందన అట్టి మార్గంలో ప్రజలు ఎవరు వెళ్లవద్దని,చెరువులలోకి గాని,గోదావరిలోకి గాని ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్ళొద్దని,అత్యవసర పని ఉంటే మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. రాయికల్ నుండి కోరుట్ల వెళ్లే రోడ్డు,రాయికల్ నుండి ఇటిక్యాల్ వెళ్లే రోడ్డు,భూపతిపూర్ ఎక్స్ రోడ్ దగ్గర నుండి మూటపల్లి వెళ్లే రోడ్డు,రాయికల్ నుండి జగిత్యాలకు వెళ్లేవారు సింగరావుపేట వెళ్లే రోడ్లు మూసి వేయడం జరిగినదని,అత్యవసర సమయాలు మాత్రమే బయటకు వెళ్లాలని ప్రజలకు ఆయన సూచించారు. మీరు వెంట తాసిల్దారు ఎమ్మె ఖయ్యూం,ఎంపీ ఓ సుష్మ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,ఎఇ పిఆర్ ప్రసాద్,మండల గిరి ధావర్‌లు, మున్సిపల్, రెవెన్యూ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి పోచయ్య కుటుంబాన్ని పరామర్శించిన సాగర్ జీ

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణానికి చెందిన కౌన్సిలర్ కౌన్సిలర్ మట్టి పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆదివారం పోచయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టి పోచయ్య రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తగా క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా ఏబీవీపీ, బీజేవైఎం, బిజెపి పార్టీలలో వివిధ పదవులు చేపట్టి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పార్టీ ఉనికిని కాపాడాడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెట్‌పల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా పోటీ చేస్తే తన గెలుపులో వెన్నటి ఉండి సహకరించాడని గుర్తు చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలకు అన్ని విధాల సహాయ సహ కారాలను అందించాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు సందర్భంగా పట్టణ ప్రజలు, మారుమూల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు చెరువుల నీరు చేరే అవకాశం ఉన్న లోతట్టు గ్రామాల ప్రాంత ప్రజలను గుర్తించి వారిని సురక్షిత ప్రదేశాలకు అధికారులు వెంటనే తరలించాలని, ప్రజలకు ఎలాంటి ముప్పు రాకుండా వారికి ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలతో మంచి సౌకర్యాలు కల్పించాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ మైంటైన్ చేయాలని , రోడ్లపై వరద నీటిని ఎప్పటిక ప్పుడు స్థానిక సిబ్బందిచే క్లియర్ చేయాలని, విద్యుత్, నీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేయాలని, అధికారులను ఆదేశించారు. చెరువులు, కాలువలు, కుంటల వద్ద ఏలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సాధించాలని తెలియజేశారు.గోదావరి పరివాహక ప్రాంతాల్లో, కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను, మేకలను మేపడానికి మరియు చేపలు వేటకు గాని ఎవరు వెళ్ళవద్దు అని ఆయన కోరారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ప్రభుత్వ అధికార యంత్రాంగానికి సంపూర్ణంగా సహ కరించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక



ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుందని, కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాల న్నారు . ఈ వర్షాలకు కల్వర్టు, చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడాని కి సాహసం చేయవద్దని కోరారు.గోదావరి నది, వాగుల పరివాహ గ్రామ ప్రజలు, పిల్లలు, యువకులు నది దగ్గరకు సెల్ఫీలు తీయడానికి ఈతలు కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు పూర్తి దృష్టి సారించాలని కోరారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొన్ని లోతట్టు ప్రాంతాలలో, గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుందనీ, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా కేంద్రాలను సిద్ధంగా చేయాలని పెద్దపల్లి, భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్లను ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశించారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో భారీ వర్షం

**- పరవళ్లు తొక్కుతున్న మత్తలు - పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గత రెండు రోజుల నుండి కురుస్తున్న ఎడతెరిం లేని వర్షంతో పాటు ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని చెరువులు, కుంటలు, చెక్ డ్యాములు, వాగులు, వంకలు జలకళతో పరవళ్ళు తొక్కాయి. దీంతో వాగులు, కాలువలు పొంగి ప్రవహిస్తు ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కలిగించాయి. మండలానికి జీవనాధారమైన హుస్సేన్ వాగు నిండుకుండలా పొంగిపొర్లుతుంది.పలు గ్రామాలలో పై భాగాన నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుల ,కుంటల మత్తలూ దూకు తున్నాయి. లోతట్టు ప్రాంతాలైన పంటపొలాల్లో నీరు నిల్వ చేరి చెరువుల సంతరిం చాయి. చెరువులలోకి



విపరీతమైన నీరు చేరుతుంది. వర్షం మూలంగా జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించింది. రైతులు, ప్రజలు రాకపోకలకు వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మత్స్యకారులు చెరువులు, కుంటల వద్ద చేపలు పట్టడం లో నిమగ్నమయ్యారు. నీటి జలకళను చూసేందుకు ప్రజలు చెరువులు, చెక్ డ్యామ్, మానేరుల వద్ద బారులుతీరారు. ఎడతెరిపిలేని కురుస్తున్న వర్షాలకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. భూగర్భంలో నీటి శాతం పెరుగు తుందని సమృద్ధిగా పూర్తిస్థాయిలో పంటలు పండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని ఎడతెరిపిలేని వర్షాలు కురిస్తే నష్టం వాటిల్లవచ్చు అని రైతులు వాపోయారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లలోకి నీళ్లు చేరి, పాత ఇల్లు కూలి నేలమట్టమయ్యాయి. స్థానిక నాయకుల ద్వారా అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించారు. బాధితులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

### అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న
## ప్రైవేటు వాణి విద్యాసంస్థ పై ఫిర్యాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి గని ప్రమాదంలో చనిపోయిన పలు కార్మిక కుటుంబాలను పరామర్శించడానికి సెంటినరీ కాలనికి వచ్చిన సిఅండ్ఎండి ననావత్ బలరాం నాయక్ ని బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ కలిసి సెంటనరీ కాలనీలోని అధిక ఫీజులు వసూలు చేస్తున్న వాణి సెకండరీ పాఠశాల గురించి ఫిర్యాదు చేశారు. వాణి విద్యా సంస్థ కార్మిక పిల్లలను దోచుకుంటుందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వాని స్కూల్ యాజమాన్యంతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేయాలని మరియు సింగరేణి యాజమాన్యమే ఈ యొక్క స్కూల్ ని నడపాలని, సి బి ఎస్ సి సిలబస్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్య హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీలకు 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలి కానీ ఇట్టి విద్యాసంస్థ ఈ నిబంధనను ఉల్లంఘి స్తుందని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగిరి మండల అధ్యక్షులు ములుమూరి శ్రీనివాస్, సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, పాల్గొన్నారు.

## ఆదివరాహ స్వామికి ప్రత్యేక పూజలు

**సూర్య కమాన్‌పూర్**



మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ ఆదివరాహస్వామి క్షేత్రంలో శ్రావణ మాసం చివరి రోజు ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి తమ కోర్కెలు తీరాలని కోరుకుంటూ భక్తులు ముడుపులు కట్టారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలువురు భక్తులు స్వామి వారి సన్నిధానంలో అన్నదానం నిర్వహించారు.

## నిండుకుండలా గుండారం రిజర్వాయర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండలం గుండారం రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నీటిమట్టంతో కలకలలాడుతుంది. భారీగా కురుస్తున్న వర్షాలతో రిజర్వాయర్ నిండింది. 12 ఫీట్ల 3 ఇంచుల నీటి మట్టంతో జలకల ఉట్టి పడుతుంది. మత్తడి నుండి నీరు బయటకి రావడంతో బొక్కల వాగు పూర్తిస్థాయిలో నీటితో కళకళల ఆడుతుంది.

## జూలపల్లిలో వ్యవసాయ కూలి మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని శివారులో గల పంట పొలంలో ఆదివారం వ్యవసాయ వలస కూలీ ఇలాసారం కిరణ్ (37) మృతి చెందాడు. పొలం పనుల కోసం వెళ్ళగా అక్కడే సొమ్మ రావడంతో పంట పొలంలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కమాన్ పూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. కాగా ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కు చెందిన కిరణ్ గత 20 సంవత్సరాలుగా జూలపల్లి గ్రామంలో రఘుపతి దగ్గర ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో కూడా ఇతనికి సొమ్మ రోగం ఉండడంతో మందులు కూడా వాడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కిరణ్ భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొట్టే ప్రశాంత్ తెలిపారు.

### తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులుగా
## శశి భూషణ్ కాచె పునర్ నియామకం

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యులుగా శశి భూషణ్ కాచేను పునర్ నియామకం చేస్తున్నట్లు కమిషన్ కార్య దర్శి రాంచందర్ కాచె కు నియామక పత్రం అందించారు. 15 మంది వివిధ రంగాల నిపుణులతో సలహా కమిటీని పునర్ వ్యవ స్థీకరిస్తూ గేజిట్ నోటిఫికేషన్ విడుదలైనట్లు పేర్కొన్నారు. గతంలో విడుదలైన గెజిట్ నోటిఫికేషన్ 8-09-2023లో పేర్కొన్న తేదీ నుండి మూడు సంవత్సరాల కాలానికి సలహా కమిటీని పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి విద్యుత్, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గార్ల ఆలోచన విధానాలను అమలు చేయడం, రైతులకు, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకై తనను నియమించిన కమిషన్ వారికి, సహకరించిన మంత్రులకు శశి భూషణ్ కాచే కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**సూర్య ఓదెల**



అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు ఓదెల మండలంలోని పలు గ్రామాల ప్రజలు, మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ రెడ్డి సూచించారు. గూడెం నక్కల వాగు ఉధృతంగా ప్రవహి స్తుండడంతో ఆయన పరిశీలించి ప్రజలు ఎవరు వాగు దాటడానికి ప్రయ త్నించకూడదని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని కరెంటు స్తంభాలు విద్యుత్ పరికరాలను తాకరాదని చెరువులు, కుంటలు వద్ద సెల్ఫీలు తీసు కోవడం మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడం లాంటి ప్రయత్నాలు చేయ కూడదని ఆయన కోరారు. పురాతన ఇండ్లలో ఉన్నవారు సురక్షిత ప్రాంతా లకు వెళ్లాలని దానికి అవసరమైన చర్యలు అధికారులు తీసుకుంటారని తెలియజేశారు.

**వర్షానికి కూలిన వృద్ధురాలి ఇల్లు**

మండలంలోని కొమిర గ్రామానికి చెందిన మల్లమ్మ అనే మహిళ ఇల్లు శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పి నట్టు గ్రామస్తులు తెలిపారు. వర్షంతో ఇంట్లోని సామాగ్రి, బియ్యం పూర్తిగా తడిసినట్లు ప్రభుత్వం తను ఆదుకోవాలని అధికారులను వేడుకుంది.

## ఎస్ఐ కి సిఐ గా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ లో గతంలో పనిచేసిన షేక్ మస్తాన్‌కు సిఐగా పదోన్నతి లభించింది. మల్టీ జోన్-1 పరిధి లో 2014 బ్యాచ్ కి చెందిన 10 మంది సివిల్ ఎస్ఐ లకు సిఐగా పదోన్నతి లభించిన విషయం విదితమే. దీనిలో భాగంగా ములుగు జిల్లాలో పని చేస్తున్న షేక్ మస్తాన్ కి పదోన్నతి లభించింది.

# ప్రభుత్వంరైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుంది

## -చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**సూర్య- కోరుట్ల**

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు.పట్టణంలోని జీ.ఎస్ గార్డెన్స్ లో కోరుట్ల వ్యవయ మార్కెట్ కమిటీ నూతనంగా నియమితులైన అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ లతో పాటు కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన అంటే కాంగ్రెస్ తోనే సాధ్యమైతుందని, రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో గోదాముల నిర్వహణ, వరి ధాన్యం రవాణాకై సరిపడే లారీల సౌకర్యాలను సమకూర్చుకోవాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులు పాటుపడాలని, రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. రైతుల సంక్షేమంతో పాటు



పేదప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. పేదప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10లక్షల వరకు సేవలు అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రూ. 2లక్షల రుణమాఫీని ప్రవేశపెట్టి అందరికి అందేలా చర్యలు చేపడుతుందని, రుణమాఫీ కానివారు ఆందోళనపడాల్సిన అవసరం లేదని అందరికి అమలయ్యేలా ప్రభుత్వం ప్రణాళికలు చేపడుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని, మాజీ సీఎం కేసీఆర్ రూ. 7లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో కమీషన్లు ఉన్నచోట పనులు జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత 10ఏళ్లలో కుటుంబ పాలన కొనసాగిందని, కేసీఆర్ అహంకారంతోనే ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీడి పవన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతిరెడ్డి, కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం, సజ్జు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రసాద్, నాయకులు సంగ లింగం, అన్నం అనీల్, సోగ్రాభి, శంకర్ గౌడ్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం

**- లోతట్టు ప్రాంతాలు జలమయం, చెరువులను తలపించిన రహదారులు - ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ**

**- వర్షాల నేపథ్యంలో నేడు పాఠశాలలకు సెలవు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో సిరిసిల్ల పట్టణంలో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఆదివారం తెల్లవారుజాము నుంచి కురిసిన భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని వెంకంపేట, ప్రగతి నగర్,సంజీవయ్య నగర్,అశోక్ నగర్ ప్రాంతాలలోని రోడ్లపై భారీగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిరిసిల్ల పాత బస్టాండ్ ప్రాంతంలోని ప్రధాన రహదారిపై వరద నీరు భారీగా ప్రవహించింది. ప్రతిసారి వర్షంతో తీవ్రంగా ప్రభావితమయ్యే శ్రీనగర్ కాలనీని వరద నీరు ముంచెత్తింది. కాలనీలోని పలు గృహాల ముందు వరద నీరు చేరడంతో కాలనీవాసులు బయటకు వచ్చే వీలు లేకుండా పోయింది. శాంతినగర్లోని లోతట్టు ప్రాంతాలలో కూడా ఎప్పటిలాగే పలు గృహాలు,పవర్లూమ్ కారా?నాలలోకి వరద నీరు చేరింది.

**-ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ**

భారీ వర్షపాతం హెచ్చరికలతో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షించారు. వరద సహాయ చర్యల కోసం జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక నెంబర్ 9398684240 ఏర్పాటు చేశారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా సహాయం కోసం ఈ నెంబర్ను సంప్రదించాలని అధికారులు సూచించారు. మరోవైపు భారీ వర్షాలు కురువనున్నాయన్న హెచ్చరికలతో అధికార యంత్రాంగం



చేపట్టిన ముందస్తు చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. కిందిస్థాయి అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు ప్రజలను ఎప్పటికప్పుడు వర్షాల పట్ల జాగ్రత్త చేశారు.వర్షాకాలం దృష్ట్యా మున్సిపల్ అధికారులు ప్రధాన కాలువలలోని సిల్టు తొలగించడం తో కూడా వరద నీటితో చాలా ప్రాంతాల్లో ఇబ్బందులు తప్పాయి.

**- ప్రజావాణి రద్దు, పాఠశాలలకు సెలవు**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. మరోవైపు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు డీఈఓ రమేష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు.





# మన ఊరు పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత

**- ప్రభుత్వ ఉపాధ్యాయుడు వినూత్న కార్యక్రమం**

**సూర్య,రాయికల్1**

మన ఊరు పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలంటూ,ప్రతి ఒక్కరికి కర్తవ్య బాధ్యతను బోధిస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు చేపట్టిన "మన ఊరు మన బాధ్యత"అనే వినూత్న కార్యక్రమం అందరిని ఆకట్టుకుంటుంది. మండలంలోని భూపతిపూర్ గ్రామ ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న బొల్లె చిన్నయ్య తొమ్మిదో తరగతి విద్యార్థిని విద్యార్థుల సహకారం తో పరిసరాల పరిశుభ్రత -మన ఊరు మన బాధ్యత అను కార్యక్రమంను మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,తాజా మాజీ వైస్ ఎంపీపీ యాచమనేని మహేశ్వర్ రావు, మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్,పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్




సంకోజీ మహేష్,నూకల గంగాధర్, మోతె అంజయ్య ప్రారంభించారు.ఈ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిల్లల్లో బాధ్యత ఉన్నప్పుడే వారు తమ ఇంటిని పరిసరాలను,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే అవకాశం ఉంటుందని,బడి పిల్లలకు మన ఊరు -మన బాధ్యత అనే చక్కని కార్యక్రమానికి శ్రీకారం చుట్టి,పిల్లల్లో తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచాలి,తద్వారా తమ ఇళ్ళు,గ్రామం కూడా శుభ్రంగా ఉంటుందని తెలియజేస్తూ ప్రత్యక్షంగా పిల్లలకు అవగాహన కల్పిస్తూ తమ బాధ్యతను తెలిపిన ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్యని అభినందించారు.అనంతరం పుర వీధుల గుండా ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తూ,గృహ యజమానులకు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించుటలో పిల్లలచే అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయులు కోల రాజగోపాల్,గుర్రం నారాయణ,టి వి గోపాల్,సుధాకర్ రావు, పంచాయతీ సెక్రటరీ హరి కృష్ణ,జిపి సిబ్బంది చిన్నయ్య,గంగారాం,బొల్లె విజయకుమార్,సంకోజీ రమేష్ బాబు,బోగ సత్తయ్య,గుండోజీ రాజేంద్ర ప్రసాద్,బొడ్డుపెల్లి నారాయణ,చిన్నరెడ్డి,లక్ష్మారెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జలదృశ్యం... ఎగువ మానేరు జలాశయం పరవళ్ళు..

**- కూడవెల్లి పాల్వంచ వాగుల ద్వారా పోటెత్తిన భారీ వరద.**

**- 35 వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో..**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం మత్తడి దూకుతోంది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మానేరులోకి భారీగా వరద నీరు చేరింది. ఆది వారం ఒక్క రోజే భారీగా 6 ఫీట్ల నీరు వచ్చి చేరింది. దీంతో మానేరు జలాశయం నిండుకుండలా మారి సాయంత్రం పరవళ్ళు తొక్కుతోంది.భారీ వర్షాలతో మానేరు జలాశయానికి కామారెడ్డి జిల్లా పల్వంచ, మెదక్ జిల్లా కూడవెల్లి వాగులు ఉప్పొంగుతున్నాయి. ఈ రెండు వాగుల నుంచి మానేరులోకి వరద నీరు భారీగా వస్తోంది. 31 అడుగుల సామర్థ్యం ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టు పూర్తిగా నిండింది. దీంతో మానేరు జలాశయం మత్తడి దూకుతూ పరవళ్లు తొక్కుతోంది. మానేరు ప్రవహించడంతో లో లెవెల్ బ్రిడ్జిల మీదుగా వరద నీరు వెళ్లే అవకాశం ఉండడంతో రెవెన్యూ పోలీస్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.వాగుల ప్రదేశాల్లో రైతులు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.

# గ్రామస్తుల చేతిలో కొండచిలువ హతం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏరియాలోని ఇండ్లలో శనివారం రాత్రి భారీ కొండచిలువ ప్రత్యక్షం కావడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురైయ్యారు. గ్రామస్తులను హడలెత్తించిన భారీ కొండచిలువ ఎక్కడ హనికలిగిస్తుందోనని చుట్టుపక్కల వారు కర్రలు, బండలతో కొట్టి చంపడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షాలకు కొండ ప్రాంతం నుండి కొండచిలువ వచ్చి ఉంటుందని గ్రామస్తులు భావిస్తున్నారు.



## జ్ఞాన సరస్వతి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని 21 సారి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.అనంతరం హనుమాన్ భజన మండలి వారు భజన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భజన మండలి సభ్యులను జ్ఞాన సరస్వతి ఆలయ పూజారులు, సేవాదళ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.పూజారులు సింహాచలం జగన్మోహన్, నవీన్ అయ్యవార్లు పూజలు నిర్వహించిన అనంతరం హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట్ల లచ్చయ్య,గుర్రం మల్లారెడ్డి, గుర్రం చంద్రారెడ్డి, సిరిపురం లడ్డు, భక్తుల రవి, సిపల్లె రాజు, దండ రవీందర్,సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి, గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, గుర్రం స్వరూప, రాణి,జనని,దేవి,పి. రమ, మంద విజయ జయలక్ష్మి సురభాగ్య లను ఘనంగా సన్మానించారు.

# వర్షాలకు నీళ్ళు నిలిచిన పలు ప్రాంతాలను పరిశీలించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ టౌన్**



వర్షాలకు నగరంలో నీళ్ళు నిలిచిపోయిన పలు ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించారు.అలకాపురి రోడ్డు నెంబర్ నాలుగు అయిదు ప్రాంతాలకు పై ప్రాంతం నుండి వర్షం నీళు ్ళ రావడం వల్ల మురికి కాలువలు లేక ఎక్కడికక్కడ రహదారులపై నీళ్ళు నిలిచి పోతున్నాయని స్థానికులు పేర్కొన్నారు. నలభై ఫిట్ల సిసి రోడ్డు వరకు మురికి కాలువలో కలిపే విధంగా సుడా నుండి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.లక్ష్మినగర్ లోని ఆమీర్ నగర్ లో దెబ్బ తిన్న మురికి కాలువ వల్ల నీళ్ళు బయటకు వెళ్ళుట లేదని త్వరలో మురికి కాలువ నిర్మాణానికి అధికారులతో మాట్లాడి పూర్తి చేయిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సుడా ఏఈ రమేష్,నాయకులు శ్రవణ్ నాయక్,అబ్దుల్ రెహమాన్,గడప అజయ్,గంగుల దిలీప్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెతుకు కాంతయ్య,ఆమెర్,లింగంపల్లి లక్ష్మణ్,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వేములవాడ పట్టణంలో వరద ఉధృతిని పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వేములవాడ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బతుకమ్మ తేప్ప వద్ద వరద ఉధృతిని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తో కలిసి పరిశీలించారు.తిప్పపూర్ లో వర్షాల ఇల్లు కూలిపోయిన గసికంటి ఎల్లవ్వను ఇల్లును పరిశీలించి తక్షణ సహాయం అందజేశారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం బేడ బుడగ జంగాల వెళ్లి పరిశీలించి నీట మునిగిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిందిగా, వెంటనే వారికి నిత్యవసర సరుకులు అందజేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంటు స్థంభాలను, వైర్లను, విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు.చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్ళద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



కోరారు.పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షితమైన ఇంట్లోకి తరలి వెళ్ళాలన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి రోజు నుంచే ఆయా జిల్లాల కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు పర్యవేక్షిస్తు న్నారని లోతట్టు ప్రాంతాల కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని నీట మునిగిన బుడగ జంగాల కాలనీ వాసులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.బుడగ జంగాల కాలనీలో నిరాశ్రయులైన వారికి కోనయ్య పల్లిలో తాత్కాలిక పునరావస కేంద్రం ఏర్పాటు చేశారు.ప్రజలంతా మొత్తంగా ఉంటూ ప్రభుత్వం ఇచ్చే హెచ్చరికలను ఆలోచన సూచనలు పాటించాలని పేర్కొన్నారు .వాగులు, ఒర్రెలు ఉద్రిక్తంగా ప్రవహిస్తున్నాయని వాటిని దాటే ప్రయత్నంలో ప్రాణాలకు ప్రమాదం ఉంది,కావున వాటిని దాటా కూడా ఉండాలని విజ్ఞప్తి చెరువులు, కుంటలు నిండి అలుగులు దునుకుతున్న తరుణంలో చేపల వేటకు వెళ్లే వారు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని,గతంలో ఇలాంటి చర్యలు అందించారో దానికంటే మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వం ముందుకు పోతుంది. వరద ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. నియోజక వర్గ ప్రజల ఏదైనా అత్యవసర పరిస్థితులు, ఘటనలు,వాగులు తెగిన వివిధ సమస్యలపై పోలీసు,రెవెన్యూ శాఖ అధికారులకు మరియు గ్రామాల్లో ఉన్న స్థానిక అధికారులకు ప్రజలు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.



# వస్త్ర పరిశ్రమ జేఏసీ ఆధ్వర్యంలో కేకే మహేందర్ రెడ్డికి సన్మానం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ నేతన్నలు గత ప్రభుత్వ హయాంలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరల బకాయిలను ఇప్పించడంలో చొరవ చూపిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్రెడ్డిని వస్త్ర పరిశ్రమ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని స్థానిక పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో జేఏసీ నాయకులు మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభు త్వం నేత కార్మికులకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా పోయినప్పటికీ,సుమారు 150 కోట్ల రూపాయలను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇప్పించడంలో కేకే మహేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు



కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా బతుకమ్మ చీరల బకాయిలను విడుదల చేశామన్న ఆయన, త్వరలోనే విద్యుత్ సబ్సిడీ సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఈ విషయంపై ఇప్పటికే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్లతో పలుదఫాలుగా చర్చించడం జరిగిందని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. జేఏసీ నాయకులు పంతం రవి మాట్లాడుతూ సిరిసిల్ల లోని వస్త్ర సంక్షోభం నివారణ కోసం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా చండీ యాగానికి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడం శోచనీయమన్నారు. వస్త్ర పరిశ్రమపై జిఎస్టి వేసిన బిజెపి ఎంపీ బండి సంజయ్ ని, వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కారణమైన స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్‌ను కూడా ఆహ్వానించి నేతన్నల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆహ్వానించక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పంతం రవి, తాటిపాముల దామోదర్, పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఆడెపు భాస్కరు, కార్యదర్శి అకారపు రవి,చేనేత సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి అశోక్,వెల్దండి దేవదాసు, బూట్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వరదకు కొట్టుకుపోయిన తాత్కాలిక మట్టి రోడ్డు

**- గంభీరావుపేట- లింగన్నపేట గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు**

**- వాగు దాటేందుకు అవస్థలు పడుతున్న గ్రామస్తులు**

**సూర్య గంభీరావుపేట**



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏగువ మానేరు పరవళ్ళు తొక్కడంతో భారీగా మత్తడి దుంకి వరద ప్రవహించడంతో గంభీరావుపేట -లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక పోవడంతో వాహనదారులు వెళ్లడానికి తాత్కాలికంగా మట్టితో వేసిన రోడ్డు వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో గ్రామంతో పాటు చుట్టూ ఉన్న గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.సిద్ధిపేట,దుబ్బాక, కామారెడ్డి లకు వెళ్లాలంటే మల్లారెడ్డిపేట, సింగారం మీదుగా తమ వాహనాలను మళ్లిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం బ్రిడ్జి నిర్మాణాన్ని పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పాత పెన్షన్ అమలు చేయాలి, ఎన్నికల హామీ నెరవేర్చాలి

**సూర్య బోయినపల్లి.**




ఎన్నికల సమయంలో ఉపాధ్యాయ ఉద్యోగులకు ఇచ్చిన పాత పెన్షన్ అమలు హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమ్ అమలుకు వ్యతిరేక దినం సందర్భంగా ఆదివారం ఆయన బోయినపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కేంద్ర ఉద్యోగులకు సంబంధించినదని ,రాష్ట్ర ఉద్యోగులకు సంబంధించిన పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు. ఉద్యోగులందరికీ వెంటనే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిలు వోడ్నాల జగన్ మోహన్, కటకం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణారెడ్డి , బోయినపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

### గంగాధర క్షేత్రంలో లోక కల్యాణార్థం

## యజుర్వేద స్వాహాకార యజ్ఞం

**- వేద పండితులు. మూగు నాగరాజు శర్మ**

**సూర్య.ఇల్లంతకుంట.**

మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో లోక కల్యాణార్థం,యజుర్వేద స్వాహాకార యజ్ఞ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త మూగు నాగరాజు శర్మ వైభవంగా ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ వేద మంత్రం అనేది అతీంద్రియ స్పృహ యొక్క ఆకస్మిక అభివ్యక్తిని పూర్తిగా పరమాత్మలో లీనం చేసి దైవత్వం-ప్రేరిత, ఏకవచన ఆలోచనా మనస్సు ద్వారా మాత్రమే సాధించబడుతుందని పేర్కొన్నారు. కాగా కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చిన వేద పండితులు పూర్ణ ఆహుతికి పూర్వం వేద మంత్రాల్ని పఠించి ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముక్కోటి దేవతలను, ప్రకృతిని ప్రార్థిస్తూ వేదమంత్రాల సహితంగా యజ్ఞ ఆహుతిలో నెయ్యి, పాలు, ధాన్యం వంటి సంభారాలు సమర్పించి యజ్ఞ కార్యక్రమాన్ని సంపూర్తి చేశారు.వేద మంత్రం అనేది అతీంద్రియ స్పృహ యొక్క ఆకస్మిక అభివ్యక్తి, ఇది పూర్తిగా పరమాత్మలో లీనమై దైవత్వం-ప్రేరిత, ఏకవచన ఆలోచనా మనస్సు ద్వారా మాత్రమే సాధించబడుతుందన్నారు. సాంప్రదాయ యజ్ఞ వ్యవస్థ యొక్క పునరుద్ధరణ, పర్యావరణం యొక్క శుద్ధీకరణ అన్ని మానవ, సమస్త జీవులకు ఆశీర్వాదం కోసం ఉద్దేశించబడిదని, ప్రపంచంలోనే సకల జనుల శ్రేయస్సును ఆశించే హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకొనే బాధ్యత అందరిపై ఉందని, అందులో భాగంగా ప్రతిఒక్కరు ధర్మ రక్షణ కోసం కంకణదారులై అయి ఉండాలని కోరారు. భక్తులకు, గ్రామ ప్రజలకు వేద పండితులు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామ ప్రజలు,మహిళభక్తులు పాల్గొన్నారు.

## వణికించిన చినుకు....

**- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డి పేట మండల వ్యాప్తంగా భారీగా వర్షం కురిసింది. శనివారం పొద్దున మొదలైన వాన ఆదివారం రాత్రి అయినా ఆగలేదు.. రైతులు వ్యవసాయ కూలీలు, ఇండ్లకు పరిమితమయ్యారు. ఇప్పటికే నిండిన చెరువులు, కుంటలు అలుగు పోస్తుంటే వాగులు వంకలు పొర్లి పొంగుతున్నాయి. ఫలితంగా చాలా చోట్ల గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. మండల కేంద్రంలో గిద్దే చెరువు నిండి పోయి అలుగు పోస్తున్నది. అదే విధంగా పదిర వాగు పొంగి పొర్లడంతో రామలక్ష్మ ణపల్లి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షం తగ్గకపోవడంతో ప్రజలు ఆదివారం సాయంత్రం వరకు ఇళ్లలోనే ఉండిపోయారు. ఎస్సై రామాకంత్, ఎమ్మార్వో రామ్ చందర్ మండలంలోని పలు గ్రామాల వాగులని సందర్శించి రైతులను అప్రమత్తం చేశారు.

## భారీ వర్షంతో రాకపోకలు బంద్

**సూర్య బోయినపల్లి:**



బోయినపల్లి మండలం స్తంభంపెల్లి గంజివాగు వద్ద ఏర్పాటుచేసిన తాత్కాలిక రహదారి భారీ వర్షాల కారణంగా పూర్తిస్థాయిలో కొట్టుకు పోవడంతో ఆదివారం రాకపోకలు నిలిపివేశినట్టు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. భారీ వర్షాలు ఉన్నందున అత్యవసర ఉంటే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించారు.

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు

**సూర్య గంభీరావుపేట**



రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గంభీరా వుపేట మండల కేంద్రనికి చెందిన మాండ్ల హన్మాండ్లు న్యూ హనుమాన్ నగర్ కు చెందిన ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవ డంతో ప్రాణాపాయం తప్పింది. కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని హన్మాండ్లు కోరారు.

# వానొస్తే వరదే...



- పలు కాలనీలలో పడవ ప్రయాణం
- పలు ఏరియాలో మోకాళ్ళ లోతు వరద నీరు..
- పలు కాలనీలలో కనబడని మోర్లు, రోడ్లు

**సూర్య మెట్‌పల్లి:-**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని పలు కాలనీలు జలమయంగా మారుతున్నాయి. బారి వర్షం కురుస్తుండటంతో వరద నీరు వీధుల్లో చేరి రోడ్లు, కాలువలు కనబడకుండా ఉంచుతుంది. దీంతో కాలనీవాసులు ఎక్కడ అడుగేస్తే ఏమి జరుగుతుందో అని ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు.

**- వాన పడితే చాలు ఇబ్బందులు...**

పలు కాలనీలలో చినుకులు పడితే చాలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పట్టణంలో దాదాపుగా 70 వేల పైచిలుకు జనాభా ఉంది పట్టణంలో గతంలో గ్రామ పంచాయితీ గా ఉన్న రెండు గ్రామాలు విలీనం కావడంతో 26 వార్డులు ఏర్పడ్డాయి. 26 వార్డులలో ఇప్పటి వరకు చాలాచోట్ల అభివృద్ధి పనులు జరగనే లేవు. బంటుపేట, బాలకిషన్ నగర్, కళానగర్, డీ డీ నగర్, సాయి రామ్ కాలనీ, బీడీ కాలనీ,రాంనగర్, స్వయంభూ హనుమాన్ ఏరియాలలో వర్షం నీటి లో పడవలు వేసుకొని వెళ్లేలా వరద నీరు రోడ్ల వెంట పారుతుంది.దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కూరగాయల మార్కెట్ ఏరియా, టీచర్స్ కాలనీ, రాజా కళామందిర్ లేడీస్ రోడ్, ఏరియాలలో వర్షం కురిసినప్పుడు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**అభివృద్ధి పనులు శూన్యం..**

ఇప్పటివరకు పట్టణ ప్రగతి పథకంలో పలు కాలనీలలో తూతూమంత్రంగా అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ మరి కొన్ని కాలనీలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు. ఇటీవల పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీటిని అందించడానికి. కాలనీలలో పైపులు వేయడంతో అక్కడ సిసి రోడ్లు పాడైపోయి గుంతలు గా ఏర్పడి నీరు నిలవడంతో గుంతలు ఏర్పడకపోవడంతో గుంతలలలో వాహనాలు, ప్రజలు దిగబడి పలు కాలనీల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి వర్షపు వరద నీటి సమస్య నుండి విముక్తి కలిగించాలని.. అధికారులను ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు.

## వార్డులో అభివృద్ధి శూన్యం..

**- తోట ప్రసాద్ కాలని నివాసి..**



చిన్నపాటి వర్షం పడితే, చాలు వరద నీటితో బాలకిషన్ నగర్ జలమయం అవుతుంది. రాక పోకలకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతు న్నాయి. ఎంతో మంది పాలకులు మారిన ఇప్పటివరకు కాలనీ అభివృద్ధి చెందలేదు. అంతే కాకుండా పట్టణంలోని లోతట్టు ప్రాంతాల ను పాలకులు పట్టించుకోవడం లేదు. అభివృద్ధి పను లు చేపట్టాలని అధికారులను అడిగితే దాటవేత మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి మా కాలనీ అభివృద్ధి చేయాలి

## వరద నీటి ఇబ్బందులు పరిష్కరించాలి.

**- మహ్మద్ ఖుతుబొద్దీన్ పాషా, (కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షుడు)**



వానలు ఎక్కువగా పడినప్పుడు పలు కాలనీలు వరద నీటితో నిండిపోతాయి. మురుగు కాల్వ లు సరిగా లేకపోవడంతో రోడ్ల పైకి నీరు చేరి, లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లలోకి చేరుతు న్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. సీసీ రోడ్లు లేక చినుకు పడితే చాలు బురదగా మారి నడవలేని పరిస్తితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకోని అభివృద్ధి చేయాలి.

## అభివృద్ధి పనులు చేపడతాం..

**-చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ**



పట్టణంలో లోతట్టు ప్రాంతాలు వరద నీరు ముంచెత్తుతున్న కాలనీలను పరిశీలించాం. పలు కాలనీలలో అభివృద్ధి పనులు చేపట్టవలసి ఉన్నది. మిషన్ భగీరథ పనుల వలన రోడ్లు ద్వంసం అయ్యాయి మిషన్ భగీరథ కాంట్రాక్టర్ డ్యామేజ్ పనులు పూర్తి చేయలేదు. సీసీ రోడ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. త్వరలో పలు కాలనీలలో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి వర్షపు నీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తీసుకుంటాం.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
- క్షేత్ర స్థాయిలో సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ 9398684240 కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచన
- అధికారులు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం

**సూర్య వేములవాడ :2**

జిల్లాలో శనివారం రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో సిరిసిల్ల పట్టణం పాతబస్టాండ్, వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట గ్రామంలోని బ్రిడ్జి వద్ద నక్కవాగు వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, పోలీస్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు.సిరిసిల్ల పట్టణం సంజీవయ్య నగర్ కమాన్ వద్ద నిలిచి ఉన్న వరద నీటిని పరిశీలించి, వరద రోడ్డుపైకి రాకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై కలెక్టర్



మున్సిపల్ అధికారులను అడిగి ఆరా తీశారు.వరద నీరు నిల్వకుండా ఏ విధమైన చర్యలు చేపట్టవచ్చో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట గ్రామంలో బ్రిడ్జి వద్ద నక్కవాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రయాణికులు వాగు దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఇండ్ల నుండి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగుల వరద ప్రవాహాలను అధికారులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ ఉండాలని ఆదేశించారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట రవాణా జరగకుండా బారికేడింగ్ చేయాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో ఆస్తి, పంట నష్టాలు, తదితర వివరాలను యంత్రాంగానికి తెలపడం కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని తెలిపారు.వివరాలను తెలియజేయడానికి కంట్రోల్ రూమ్ నంబర్ 9398684240 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.పర్యటనలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ షరీఫ్ మోహియొద్దీన్, ఈఈ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని,ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు.

# జరా...! ఈ మ్యాన్ హెూల్‌ను పూడ్చరా...!?

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మూడో వార్డులో రోడ్డు మధ్యలో ఏర్పడ్డ మ్యాన్ హెూల్ ను అధికారులు పూడ్చురా అంటూ వార్డు ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజీ పై వేసిన స్లాబుకు హెూల్ ఏర్పడిందని, కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా పనిచేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు అందులో పడకుండా తాత్కాలికంగా బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# మంథనిలో అక్రమ నిర్మాణాలపై మునిసిపల్ అధికారుల కొరడా

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లా మంథనిలో మునిసిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించారు. పట్టణంలోని బస్టాండ్ ఏరియా నుండి శ్రీపాద చౌకు చౌరస్తా వరకు తెల్లవారుజాము నుంచి అనేక నాటకీయ పరిణా మాల మధ్య అక్రమ కట్టడా లను మంథని మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి పర్యవేక్షణలో కూల్చివేతల పర్వం చేపట్టారు.మునిసిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు పైకి ఆక్రమించుకొని ఉన్న ఫ్లెక్సీలు,నేమ్ బోర్డులు , హెూటల్, పండ్ల దుకాణం ల ముందు నిర్మించిన పందిళ్లను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా షాపుల ముందు పందిళ్లు వేయడంతో రోడ్లపై వెళ్లే వాహన దారులకు రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ముందు జాగ్రత్తగా ఈ అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక చవితి కి విగ్రహాలు సిద్ధం...

**- ఉట్టిపడుతున్న కళాకారుల నైపుణ్యం**

**సూర్య, హుజురాబాద్**



ప్రతి ఏడాది హిందువులు జరుపుకునే వినాయక చవితి పండుగ త్వరలోనే రానుండడంతో మండపాల్లో ప్రతిష్టించడానికి వినాయక విగ్రహాలను విక్రయించ డానికి సిద్ధంగా ఉంచారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసం శుక్ల చతుర్థి రోజు హిందువులు వినాయక చవితి పండుగను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ పండుగ శనివారం ప్రారంభం కానుండడంతో హుజురాబాద్ పట్టణంలో మూడు చోట్ల రాజస్థాన్ కళాకారులు అందమైన విగ్రహాలను సిద్ధం చేశారు. వినాయక చవితి పండుగను భక్త సమాజాల వారు అందమైన మంటపాలను ఏర్పాటు చేసి అందులో ఎత్తైన వినాయక విగ్రహాలను ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు పూజలను నిర్వహిస్తారు. వినాయక చవితి సందర్భంగా హుజురాబాద్ పట్టణంతో పాటు వివిధ గ్రామాల పక్క మండలాల ప్రజలు హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను కొనుగోలు చేస్తారు. గత మూడు నెలల క్రితం రాజస్థాన్ కళాకారులు వినాయక విగ్రహాలను తయారుచేసి వాటికి అందమైన రంగులు వేసి సిద్ధం చేశారు. 4000 రూపాయలతో ప్రారంభించి 50 వేల రూపాయల వరకు అందమైన ఎత్తైన వినాయక విగ్రహాలు లభిస్తున్నాయి. భక్త సమాజాల వారు వారి శక్తి మేరకు విగ్రహాలను కొనుగోలు చేస్తారు. విగ్రహాలు ఏర్పాటు చేయడమే కాకుండా తొమ్మిది రోజులపాటు మండపాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తారు. హుజురాబాద్ పట్టణంలో గత ఏడాది 130 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలంలో మరొక 200 విగ్రహాలు ఏర్పాటు అయ్యే అవకాశాలున్నాయి. వినాయక చవితి సందర్భంగా కళాకారులు వివిధ రకాల ఆకారాల్లో ఆకర్షణీయంగా తయారుచేస్తారు. ప్రతి ఏడాది కూడా కళాకారులు కొత్త కొత్త ఆకృతుల్లో వినాయక విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తారు. నూతన రకపు వినాయక విగ్రహాలకు ప్రజల నుండి డిమాండ్ ఉంటుంది.



సూర్య
www.suryaa.com



# చందుర్తి లో భారీ వర్షం

**- రహదారుల పైకి వరద నీరు నిలిచిన రాకపోకలు - నిండుకుండలా చెరువులు దుంకుతున్న మత్తాడులు**

**- నీట మునిగిన పంట పొలాలు ఆందోళనలో రైతులు**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం రాత్రి నుండి కురిసిన భారీ వర్షానికి ఆదివారం వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై మల్యాల వద్ద వరద నీరు ప్రవహిస్తుండడంతో కోరుట్ల వేములవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి వేములవాడ నుండి బయలుదేరిన మూడు బస్సులు మల్యాల వద్దకు చేరుకునేసరికి రోడ్డుపైకి నీరు రావడంతో గంటపాటు నిలిచి వేచి ఉన్న వరద ఉధృతి తగ్గకపోవడంతో బస్సులు వేములవాడకు వెనుతిరిగి పోయాయి ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు జోగాపూర్ ఎల్లమ్మ



దేవాలయం వద్ద రోడ్డుపైకి వరద నీరు చేరడంతో జోగాపూర్ రామారావు పెల్లి కిష్టంపేట సనుగుల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి తిమ్మాపూర్ దోబీగాట్ల వద్ద రోడ్డుపైకి నీరు చేరడంతో తిమ్మాపూర్ రామన్నపేట అలాగే రౌడీ చెరువు ఆలుగు దుంకడంతో చందుర్తి రామన్నపేట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి బంగాళాఖాతంలో వాయుగుండం దృశ్య తెలంగాణలో వర్షాలు పడుతుండం తో చందుర్తి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా బయటకు వెళ్ళవద్దని పొలాల వద్ద విద్యుత్ స్తంభాలను తీగలను ఎవరు ముట్టు కోవద్దని రోడ్డుపై నీరు ఉన్న ప్రదేశంలో వాహనాలను నడపకూడదని జాలర్లు చేపల వేటకు వెళ్లవద్దని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మండల ప్రజలకు సూచించారు రెండు రోజుల కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీట మునిగి రైతులు ఆందోళన చెందుతున్నారు వర్షాలకు చెరువులు నిండుకుండలా నిండి మత్తడులు దుంకుతున్నాయి.

## హుజురాబాద్ లో 13 సెంటీమీటర్ల వర్షపాతం

**- లోతట్టు ప్రాంతాలు జలమయం**

**సూర్య, హుజురాబాద్**



అల్పపీడన ప్రభావం వల్ల శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజామున వరకు హుజురాబాద్ పట్టణంలో 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. రాత్రి రెండు గంటల ప్రాంతంలో ప్రారంభమైన వర్షం ఆదివారం ఉదయం 8 గంటల వరకు ఏకధాటిగా కురిసింది. రాత్రి నుండి కురిసిన భారీ వర్షంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు వీధుల్లో ఇండ్లలోకి నీరు వచ్చి చేరింది. పట్టణంలోని మామిండ్ల వాడ, బుడగ జంగాల కాలనీ, కిందివాడ, పకీరువాడ, రజక వాడ లలో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. బుడగ జంగాల కాలనీ లోని పలు వీధులన్నీ నీటిమయం కావడం, పలువురు ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మామిండ్లవాడలో ఒక ఇంటికి స్వల్పంగా నష్టం కలగడంతో ఎమ్మార్వో కనకయ్య ఆదేశంతో అధికారులు ఆ ఇంటి యజమానిని ఇతర ప్రాంతానికి తరలించారు. ఆదివారం మధ్యాహ్నం 4.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. భారీ వర్షం వల్ల హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నీటితో నిండిపోయింది. చిలుక వాగు భారీగా పారుతుండడంతో హుజురాబాద్ కు, కనుకులగిద్దకు ప్రయాణ సౌకర్యాలు దెబ్బతిన్నాయి. పట్టణంలోని నీటిపారుదల శాఖ కార్యాలయం ఎదుట నీటితో నిండిపోయింది.

## చిలుక వాగు కు వరద

**- రాకపోకలకు అంతరాయం**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపంలో గల చిలుక వాగుకు భారీ వరద రావడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. అల్పపీడన ప్రభావం వల్ల 13 సెంటీమీటర్ల వర్షపాతం హుజురాబాద్ లో నమోదు కావడంతో చిలుక వాగు కు భారీ ఎత్తున వర్షపు నీరు చేరడంతో వరద ఉధృతంగా వచ్చింది. వరద నీరు చిలుక వాగుపై నిర్మించిన బ్రిడ్జి పై నుండి వెళ్తుండడంతో కనుకుల గిద్దె, హుజురాబాద్ ల మధ్య రాకపోకలకు పూర్తిగా అంతరాయం కలిగింది. చిలుక వాగు పక్కనే ఉండే వడ్డెర కాలనీ వారికి హుజురాబాద్ తో సంబంధాలు తెగిపోయాయి. ఈ ప్రాంత ప్రజలు హుజురాబాద్ రావాలంటే కందుగుల మీదుగా రావలసి వస్తుంది. ఇటీవల సైతం భారీ వర్షం కురిసినప్పుడు చిలుక వాగు పొంగడం వల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. వర్షం వచ్చిన ప్రతిసారి ఇదే ఇబ్బంది కలుగుతుండడంతో ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మించాలని, దీనికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## దంచికొట్టిన వర్షాలకు నీట మునిగిన పంట పొలాలు

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో శనివారం రాత్రి దంచి కుట్టిన భారీ వర్షాలు. భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. శంకరపట్నం మండలం అంబాల పూర్, కేశవపట్నం, అర్కండ్ల, ఎర్రడపల్లి, గద్దపాక కాచాపూర్, అందాల పెల్లి, మెట్టుపల్లి, గ్రామాలలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పలు గ్రామాల్లో ఇండ్లు పాఠశాలలు నీటి మునిగాయి. చెరువులు వంకలు, లోతట్టు ప్రాంతాల జలమయమయ్యాయి. పంట పొలాలు నీట మునిగాయి. రైతులు తీవ్ర నష్టపోయారు. ఇతర పంటలు నీట మునిగాయి.రైతులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని. రైతులు కోరుతున్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు

**- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో పాటు రాన్నున రోజుల్లో అతి భారీ వర్షాలు పడనున్న నేపథ్యంలో మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం ఎస్సై అశోక్ సూచించారు. రుద్రంగి కేంద్రంలోని నందివాగు, గండి వెంకటేశ్వర స్వామి ఒర్రె లో భారీగా వరద మీరు ప్రవహించడంతో పోలీసులు భారీ గేట్లు ఏర్పాటు చేశారు. మత్తడి దాటిన గోలపులొద్ది చెరువు, కొచ్చగుట్టతండాకు వెళ్లే కాలువ, మాటు కాలువ, ఉధృతంగా ప్రవహించడంతో పోలీస్ సిబ్బంది వాహనాలను రాకపోకలను నిలిపివేసి వరద ఉధృతి తగ్గిన తరువాత వాహనాలకు వెళ్లాడానికి అనుమతించారు. మానాలలో తాతమ్మ చెరువు వద్ద భారీగా వరద నీరు రావడంతో ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బారీకేడ్లు ఏర్పాటు చేసి గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు. బడితండాలో ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరదం ఉధృతికి చుట్ట ప్రక్కల గ్రామాల నుండి రాకపోకలను నిలిపివేశారు. వర్షాలు పడుతుండటంతో రైతులు పొలాలకు వెళ్లినప్పుడు విద్యుత్ స్థంబాలు, బావుల వద్ద జాగ్రత్త వహించాలని కోరారు. శిథిలా వ్యవస్థలో ఉన్న ఇంటిలో ఉండకుండా సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని, వాహనదారులు వెళ్లేటప్పుడు కల్వర్టుల వద్ద జాగ్రత్త వహించాలని మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉండడంతో ప్రజలు అవసరమైతే తప్ప ఇండల్లో నుండి బయటికి వెళ్లవద్దని ఎస్ఐ అశోక్ సూచించారు.

## నిండుకుండల కొత్తపల్లి చెరువు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలోని చెరువు నిండుకుండలా మారి మత్తడి దూకుతుంది. వర్షాలు తీవ్రంగా పడుతున్నందున చెరువు వద్దకు ఎవరు వచ్చి సెల్ఫీలు దిగ కూడదని పలువురు తెలిపారు. వర్షాల వేల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అధికారులు కోరారు.

## భారీ వర్షాల దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎంపీడీవో శ్రీధర్**

**సూర్య, వీణవంక**

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీణవంక ఎంపీడీవో శ్రీధర్ సూచించారు. మండలంలోని వీణవంక, నర్సింగాపూర్ గ్రామాల మధ్య గల నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు భారీ వర్షాలకు తెగిపోవడంతో ఆయన సిబ్బందితో కలిసి ఆదివారం పరిశీలించారు. రోడ్డుపై నిత్యం నడిచే వాహనాలకు అంతరాయం కలగడంతో ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటికి రావాలని సూచించారు. ఎంపీడీవో వెంట ఏపిఓ శ్రీధర్, గట్టు స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వీణవంక మండలంలో ఎడతెరిపి లేని వర్షం

**- మత్తడి దూకిన చెరువులు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. భారీ వర్షలతో వరద నీరు రోడ్డుల పై చేరడంతో జమ్మికుంట – కరీంనగర్ రహదారిని తాత్కలికంగా మూసి వేసి వాహనాలను దారి మళ్ళించారు. ఎంపీడీవో శ్రీధర్ మామిడాలపల్లి, నర్సింగాపూర్ గ్రామాల వద్ద రహదారిపై వరద నీరు చేరడంతో వాటిని పరిశీలించి రహదారులను మూసి వేయించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ప్రయాణాలు మానుకోవాలని, అత్యవసరం అయితే తప్ప బయటికి రావద్దని సూచించారు. రహదారులు మూసి వేయడంతో ప్రయాణికులు దాదాపు రెండు కిలో మీటర్లు నడిచి వెళ్తుఇబ్బంది పడ్డారు. మండలంలో 740 సెంటి మీటర్ల వర్షపాతం నమోదయింది. మండలంలోని వీణవంక, ఎలబాక, ఘన్ముకుల, రెడ్డిపల్లి, కనగర్తి, బేతిగల్, మామిడాలపల్లి, చల్లూరు గ్రామాల్లో చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి. వీణవంక వాగు ఉదృతంగా ప్రవహస్తుంది. మానేరు ఆయకట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను అధికారులు కోరారు.

## పద్మశాలి కులోన్నతి సంఘ ఎన్నికలు

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని పద్మశాలి కులోన్నతి సంఘ ఎన్నికలను స్థానిక పద్మశాలి కళ్యాణ భవనంలో ఆదివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అందే శివప్రసాద్, బోగ శ్రీధర్ కుమార్ లు మాట్లాడుతూ పద్మశాలి కులోన్నతి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యులతో పాటు యువత అధ్యక్ష స్థానాలకు ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. సంఘంలో మొత్తం 4657మంది సభ్యులు ఉండగా, వీరిలో 2418మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో పద్మశాలి కులోన్నతి సంఘం అధ్యక్షునిగా గుంటుక ప్రసాద్, ఉపాధ్యక్షునిగా కటుకం వినయ్, ప్రధాన కార్యదర్శిగా బండ్ల రవి, సహాయ కార్యదర్శిగా గోసికొండ కుమారస్వామి, కోశాధికారిగా అందే రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎక్కల్ దేవి రాంచందర్, చెన్న శ్రీనివాస్, అంగరి రామకృష్ణ, నల్ల ప్రశాంత్, పడాల గణేష్, గాజుల మధు, యువత అధ్యక్షునిగా జక్కుల ప్రవీణ్ లు గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల నిరసన ర్యాలీ

**-సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి**

**-తెలంగాణ ఉద్యోగ సంఘాల జె ఏ సీ జిల్లా ఛైర్మన్ శంకర్**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

సిపిఎస్ పెన్షన్ విద్రోహ దినంగా ఆదివారం ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన కార్యక్రమాలు చేసినట్లు తెలంగాణ ఉద్యోగ సంఘాల జే ఏ సి జిల్లా ఛైర్మన్ బొంకూరి శంకర్ తెలిపారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఉద్యోగులందరూ ర్యాలీగా వెళ్లి అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు గొడ్డలి పెట్టులాంటిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యమిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 54 సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జే ఏ సి పిలుపు మేరకు నిర్వహించే నిరసన కార్యక్రమాలకు జిల్లాల్లోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారని తెలిపారు. సమావేశంలో పీఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్, గుండు కృష్ణమూర్తి, ఎస్ టి యూ టీఎస్ జిల్లా అధ్యక్షులు మెరుగు సతీష్, డిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు లింగం శ్రీనివాస్, రవి కుమార్, జీవన్ రాజు, లక్ష్మన్, కొమురయ్య, పురుషోత్తం రెడ్డి, ఎడిపెల్లి సంతోష్, బ్రహ్మానంద రెడ్డి, ఖదీర్, రాజయ్య, రాజ ప్రసాద్, మనోహర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# చందుర్తి మండలం లో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**సూర్య చందుర్తి**

వరద నీరు ప్రవహిస్తున్న రోడ్లపై ప్రయాణికులు రాకపోకలు సాగించవద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఆదివారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి నుండి మరిమడ్ల అలాగే నిజామాబాద్ నుండి మామిడిపెల్లి చందుర్తి మండలం మూడపల్లి, మల్యాల గ్రామాల్లో రహదారుల మీద ప్రవహిస్తున్న వాగులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ అఖిల్ మహాజన్ అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా వాగులు ప్రవహిస్తున్న రహదారిపై ప్రయాణికులు రాకపోకలు సాగించకుండా చూడాలని అన్నారు. ఆయా వాగుల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి వాచర్‌ను నియమించామని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ




కార్యదర్శి వాచర్ గా వ్యవహరిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని సిబ్బందికి సూచించారు. స్థానిక అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

జిల్లా పరిధిలోని ప్రయాణికులు రోడ్లపై ప్రవహిస్తున్న వాగులు దాటడానికి ప్రయత్నం చేయవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని అన్నారు. రెవెన్యూ, పోలీస్ పంచాయితీ మున్సిపల్ విభాగాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమస్యలు ఉంటే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9398684240కు ఫోన్ చేసి సంప్రదించాలని, అన్ని మండల కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని కలెక్టర్ వెల్లడించారు. పర్యటనలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, కోనరావుపేట తహాశీల్దార్ విజయ ప్రకాష్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# కొదురుపాక పీహెచ్ సి ని సందర్శించిన డిఎంహెచ్ఓ

**- దోమలు కుట్టకుండా పుట్టకుండా జాగ్రత్త వహించాలి**

**సూర్య బోయినపల్లి.**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏం వసంత రావు ఆదివారం కొదురుపాక పిహెచ్ సి సందర్శించరు.దీనిలో భాగంగా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వేడివేడి ఆహారమును భుజించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగవలెనని, వర్షపు నీరు ఇంటి చుట్టూ నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా పుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, జ్వరము సోకినచో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిని లేదా ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చికిత్స తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసినారు.



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్లో యజమానులకు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం సరియైన వసతులు, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ(వేస్ట్ మేనేజ్మెంట్) ఫైర్ సేఫ్టీ మొదలగు అనుమతులు పొంది, హాస్పిటల్ ఎవరి పేరు మీద అయితే రిజిస్ట్రేషన్ జరిగి ఉందో, వారు మాత్రమే ఆసుపత్రిని నిర్వహించాలని, ఆస్పత్రిలో పనిచేసే ప్రతి సిబ్బంది యొక్క వివరాలను బయట డిస్ప్లే చేయాలని,వ్యాధి నిర్ధారణ ధరల పట్టిక రిసెప్షన్ లో ఉంచాలని,ల్యాబ్ లో సరియైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రైవేట్ హాస్పిటల్ నిర్వాహకులకు సూచించినారు. దీనితో పాటు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ప్రతి జ్వరం కేసుని డిఎంహెచ్ఓ ఆఫీస్ కి ప్రతి రోజు కేసు డీటెయిల్స్ ని పంపించాలని ఎలీసా టెస్ట్ పాజిటివ్ వచ్చిన కేసులను మాత్రమే డెంగ్యూ కేసులుగా నిర్ధారించాలి. సరైన రిపోర్ట్ లేకుండా డెంగ్యూ జ్వరంగా నిర్ధారించినచో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని వివరించారు. వైద్య అధికారి రేణు ప్రియాంక, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దంచికొడుతున్న వానలు....

**- రోడ్లు, ఇళ్ళు అంతా జలమయం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



దంచికొడుతున్న వానలకు రోడ్లు, ఇళ్ళు తేడా లేకుండా అంతా జలమయం అయ్యాయి. ఆదివారం ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలు నీటితో నిర్బంధం అయ్యాయి. అన్ని మండలాల్లో వర్షపునీరు తో చెరువులు కుంటలు పూర్తిగా జలమయమయ్యాయి. ప్రజలు ఇంటికి పరిమితం అయ్యారు.మండలంలోని పలు ప్రాంతాల్లో హుస్సేన్ వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్‌లో వర్షం నీరుతో నిండి పొర్లుతున్నాయి. వర్షపు నీరు తో జనావాసాలు ప్రధాన రోడ్లు చెరువులు పూర్తిగా జలమ యమయ్యాయి కొత్తపల్లి గ్రామంలో లోని రోడ్డు డ్యామ్ పై, బోజన్నపేట చెరువు కట్ట పై నుండి రోడ్డు పై నీరు ప్రవహిస్తోంది. అలాగే నిట్టూర్, తురకల మద్దికుంట, కొత్తపెల్లి పలు గ్రామాల్లో ఇండ్లలోకి కూడా నీరు చేరాయి. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముసురు తో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పొలాల్లోకి వర్షపునీరు ఎక్కువగా రావటంతో చెరువులను తలపిస్తున్నాయి.గ్రామాల్లో రోడ్డుపై వర్షపునీరు ప్రవహిస్తున్నాయి.ఇలానే వర్షం కొనసాగితే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తు న్న వర్షాలకు పెద్దబొంకూర్ గ్రామంలో ఇండ్లల్లోకి నీరు చేరుకుంది.భారీగా కురుస్తున్న వర్షానికి బొడ్డుపేల్లి రాజమ్మ ఇండ్లలోకి నీరు చేరింది. అలాగే కొత్తపల్లిలో రోడ్డుపై వరద నీరు రావడటంతో కొన్ని ఇళ్ల లోకి నీరు చేరింది.

# అంబేద్కర్ యువసేన అధ్యక్షుడిగా రాజేష్

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ పరిదిలో అంబేద్కర్ యువసేన యూత్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి.ఇట్టి ఎన్నికల్లో యూత్ అధ్యక్షులుగా మారంపెల్లి రాజేష్, ఉపాధ్యక్షులుగా లింగపెల్లి వేణు, ప్రధాన కార్యదర్శి పాలెపు నాగరాజు,కార్యదర్శిగా బట్టు ప్రవీణ్, కోశాధికారిగా నిగ స్వామి ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి తో పాటు,సమాజ సేవకు పాటుపడుతామని ఆయన అన్నారు.

# స్నేహితుల కుటుంబాలకు సాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం పరిధి రాజాపూర్‌కు చెందిన అవునూరి మధు ఇటీవల మృతి చెందాడు. మధు సోదరుడు అవునూరి సాగర్ తో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు రూ.20వేల సాయాన్ని శనివారం అందించారు. అలాగే వీరితోనే చదువు కున్న మరో మిత్రుడు దేవా నాగరాజు తండ్రి లింగాస్వామి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందించారు. కష్టకాలంలో స్నేహితుల కుటుంబాలకు అండగా నిలిచి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రఫిక్, నాగేశ్, లక్ష్మణ్, శ్రీనివాస్, నరేశ్, కృష్ణ, అనుదీప్, కార్తీక్, మహేందర్, సతీశ్, వంశీ, కోటేశ్ పాల్గొన్నారు.

## పెట్రోల్ పోసుకొని చికిత్స పొందుతూ యువకుడు మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన యువకుడు మనీ యాపుల వేధింపులు తట్టుకోలేక ఇటీవల శరీరంపై పెట్రోల్ పోసుకొని నిప్పంటు పెట్టుకున్నాడు. కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన తూండ్ల శ్రీనివాస్(30) ఇటీవల పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం కరీంనగ ర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు అవివాహితుడు మనీయాప్‌లో అప్పుచేసి శ్రీనివాస్ మృతి చెందడం పట్ల అతని కుటుంబం విషాదంలో అలుముకుంది.

# డెంగ్యూ జ్వరంతో యువకుడు మృతి

**సూర్య మల్లాపూర్**

డెంగ్యూ జ్వరంతో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామనికి చెందిన మైలారపు సందేష్ (24) గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతూ చికిత్స కోసమై నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా డెంగ్యూ జ్వరంతో రక్తకణాలు అధికంగా తగ్గినట్లు వైద్యులు గుర్తించారు. కాగా చికిత్స పొందుతున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో ఆదివారం ఉదయం మరణించాడు. యువకుడు మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**అత్యవసరం అయితేనే బయటకు వెళ్ళండి**

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



చొప్పదండి నియోజక వర్గం ప్రజలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పలు సూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంలో ప్రజలు తప్పనిసరి అయితేనే బయటకు వెళ్ళాలని అని కోరారు. చిన్నారులను, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. శిథిల వ్యవస్థలో ఉన్న భావనలకు, తాత్కాలిక నిర్మాణాలకు దూరంగా ఉండాలని కోరారు. అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలు ఇబ్బంది పడ్డ చోట వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకురావాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ బి .సత్యప్రసాద్**

**సూర్య -కోరుట్ల**



గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు కోరుట్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పట్టణంలోని 10,11 వార్డు ల లో గలలోతట్టు ప్రాంతాలను ఆదివారం పరిశీలంచారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతితో పాటు సంబంధిత అధికారులకు సూచించారు. గత రెండు రోజుల నుండికురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమతంగా ఉండాలన్నారు. ఈ మేరకు ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా యువత, పిల్లలు చెరువులు, కుంటల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈయన వెంట అదనపు కలెక్టర్ రాంబాబు, కోరుట్ల ఆర్డీవో ఆనంద కుమార్, తహాశీల్దార్ కిషన్, ఎంపీడీఓ రామకృష్ణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం ఇవ్వండి

**సూర్య, ఇల్లంతకుంట..**

గత రెండు రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రభుత్వం మండల కేంద్రంలోని సహాయ సహకారాలకు హెల్ప్‌లైన్ 9985437929.నెంబర్ కు కాల్ చేయండి అని మండలస్థాయి అధికారులు తెలిపారు. వర్షాలవల్ల ఎలాంటి ఇనుప చువ్వలను, విద్యుత్ పోల్స్, వైర్లను, అదే విధంగా పాడుబడ్డ ఇళ్లగోడల ఆవరణలోకి, అవసరమైతేనే బయటకు వెళ్లాల్సి వస్తేనే వెళ్ళాలని సూచించారు. అదే విధంగా జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల బిఆర్ఎస్ పార్టీ, మండల కాంగ్రెస్ పార్టీ ల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి, భూంపల్లి రాఘవరెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో శనివారం ప్రజలు వర్షాల వల్ల అప్రమత్తంగా వుండాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని ఆ పార్టీల కార్యకర్తలు సిద్ధంగా వుండాలని కోరారు.

# హనుమాన్ యూత్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, చొప్పదండి**



హనుమాన్ యూత్ క్లబ్ రేవల్లి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్ గౌడ్, బిల్లాడి అనిల్ రెడ్డి,బంధారపు మధుసూదన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా సుద్దాల సాయి కృష్ణ,ఉపాధ్యక్షులుగా వడ్నాల సిద్ధార్థ, సిపెల్లి వినయ్, వంగపల్లి కరుణాకర్,ప్రధాన కార్యదర్శిగా సిపెల్లి నవీన్ కుమార్, బండరపు మణికంఠ, అంతగిరి సందీప్ క్యాషియర్ గా,గ్యజంగి అనీష్ కార్యదర్శులుగా బంధరపు అజయ్, గ్యాజంగి సాయి కిరణ్, కార్యనిర్వహణ అధ్యక్షునిగా గడ్డం ప్రేమ్ చందు, సంయుక్త కార్యదర్శి మనోజ్ చేగంటి,మహేష్ చేగంటి, మణిదీప్ఉకంటి,రాజకుమార్ బందారపు మహేష్, చేయగంటి సతీష్,నాంపల్లి సందీప్, ఒడ్నాల శ్రీనివాస్,గడ్డం తిరుమల్ రెడ్డి, ఊకంటి మనోహర్ రెడ్డి,సాయి కృష్ణ, గడ్డం మణిదీప్ రెడ్డి,Vlog చెగంటి,రాకేష్ రాజుతో పాటు 25 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

# కురుస్తున్న వర్షాలు -పొంగుతున్న ఒర్రెలు, వాగులు, తెగిన రోడ్లు

**- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, వాహనదారులు. - రోడ్లపై బారికేడ్లను ఏర్పాట్లు చేసిన పోలీసులు**

**సూర్య, ఇల్లంతకుంట**

గత రెండు రోజులుగా కురుస్తున్న వానలతో ఒర్రెలు పారి కుంటలు, చెరువులు నిండు కుండలా మత్తడ్లు దూకి వాగులు ఆదివారం ఉప్పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని జవారిపేట -నర్సక్కపేట గ్రామాల మధ్య వున్న బిక్కవాగు లో వేసిన రోడ్డు,తాళ్లపల్లి -బేగంపేట కు వెళ్లే రోడ్డు వరదనీటి ప్రవహానికి రోడ్లు తెగిపోయి రైతులకు, వాహనదారులు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అటుగా వెళ్లకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాను సారంతో ఇల్లంతకుంట ఎస్సై కే.శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు పలు గ్రామాల్లోని ఒర్రెలు, వాగుల వద్ద అటుగా వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ భారికేడ్లను ఏర్పాటు చేశారు.జిల్లా, డివిజన్ స్థాయి అధికారులను ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులను వరద పరిస్థులను అడిగి తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేసేందుకు



చర్యలు చేపట్టారు.

**జవారీపేట గ్రామస్థులకు శాపమేన?.**

మండలంలోనినర్సక్కపేట- జవారిపేట గ్రామాల మధ్య వున్న బిక్కవాగు లో వేసిన రోడ్డు గత రెండేళ్లుగా వర్షకాలం లో వరద ఉధృతికి తెగిపోతుంది.గత ఏడాది సెప్టెంబర్ మాసం లో కురిసిన వర్షాలకు తెగిపోయిన రోడ్డు మరమ్మత్తులు ఆలస్యంగా చేపట్టడంతో జవారిపేట గ్రామస్థులు కరీంనగర్, సిరిసిల్ల జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే గాలిపల్లి మీదుగా తిరిగివెళితే సుమారుగా 6 కిలోమీటర్ల దూరం అవడం విద్యార్థులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు,ఈ సారి గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మరో సారి రోడ్డు తెగిపోయిందని, ఎన్నాళ్లకో గ్రామంలోకి బస్ రావడం, కాలినడకతో వెళ్లడమోనని బిక్కవాగు జవారిపేటకు గ్రామస్థులకు శాపంగానే బావిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

జవారిపేట -నర్సక్కపేట బిక్కవాగులో కాజ్వే నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులకు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన పనులు చేపట్టకపోవడం పై, అట్టి నిధులు ఏమైనట్టుగా అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువత్తుతున్నాయి. ఇప్పటికైనా వర్షాలు తగ్గు ముఖం పట్టగానే తాత్కాలిక రోడ్డు వేసేలా చర్యలు చేపట్టాలని అధికార యంత్రంగాన్ని విద్యార్థులు, గ్రామస్థులు కోరారు.

## గత పాలకుల నిర్లక్ష్యం వల్లే సిరిసిల్లలో వరద ముప్పు.

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గత పాలకుల నిర్లక్ష్యం,సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ అనాలోచిత నిర్ణయాల వల్లే సిరిసిల్ల పట్టణం వరద ముప్పున ఎదుర్కొంటుందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో సిరిసిల్లలోని పలు లోతట్టు ప్రాంతాలలో కేకే మహేందర్ రెడ్డి పర్యటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లతోపాటు పలువురు అధికారులతో పాత బస్టాండు ఏరియాలో వరదనీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం అనాలోచిత నిర్ణయాల వల్లే పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు వరద ముప్పును ఎదుర్కొంటున్నాయి అన్నారు. పాత బస్టాండ్ ప్రాంతంలో వరద నీటిని మళ్లించేందుకు 40 లక్షల రూపాయలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ కాలువ ఎందుకు పనికి రాకుండా పోయిందని ఆయన అన్నారు. చిన్నపాటి వర్షానికే పాత బస్టాండ్ ప్రాంతం జలమయం కావడం అనేది కేవలం మున్సిపల్ పాలకవర్గ అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనమని ఆరోపించారు. కమిషన్ల మీద ఉన్న ఆసక్తి సిరిసిల్ల పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో చూపించలేకపోయారని ఆయన విమర్శించారు. కేకే మహేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చెప్పదండి ప్రకాష్ పలువురు కాంగ్రెస్ నాయకులు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.

## పాతాళగంగ...పైపైకి..

**- బోరుబావి నుండి ఉబికి వస్తున్న నీళ్లు - ఆనందంలో రైతులు**

**సూర్య కోనరావుపేట**



రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాతాళ గంగ పైపైకి ఉప్పొంగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో రిజర్వాయర్ కింద బోరుబావి నుండి నీళ్ళు ఉబికివస్తున్నాయి. గ్రామానికి చెందిన జంగిటి లింగయ్య అనే వ్యవసాయ పొలం వద్ద బోరు నుండీ కరెంటు వేయకుండానే కేసింగ్ పైపు పై నుండి నీళ్ళు ఉబికివస్తున్నాయి. మొన్నటి వరకు నీళ్ళు సరిగ్గా లేకపోగా ఒక్కసారిగా గంగమ్మ తల్లి పొంగిపొర్లడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ దృశ్యాన్ని చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## క్రైస్తవ ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని సిఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం నాడు టీచర్స్ సండే ను పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న క్రైస్తవ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫాస్ట్రేట్ చైర్మన్, వెస్లీ చర్చి ఆలయ గురువు జీవరత్నం మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులు మూల స్తంభాలని, దేశ నిర్మాతలు అని పేర్కొన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మహోన్నతమైనదని కొనియాడారు. ఆదర్శ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఏనలేనిదని తెలిపారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, ఆదర్శాలు సమాజానికి మార్గ నిర్దేశం చేస్తాయని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## జోరు వానలు... పొంగిన వాగులు

**- ధ్వంసమైన రోడ్లు... నిలిచిన రాకపోకలు**

**- మునిగిన పంట పొలాలు ప్రజలకు తప్పని తిప్పలు**

**సూర్య కోనరావుపేట**



మండల వ్యాప్తంగా రెండు రోజులుగా వానలు జోరుగా కురుస్తున్నాయి. దీంతో మూల వాగు ప్రాజెక్టు పొంగిపొర్లడంతో మూల వాగు పరివాహక ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నిమ్మ పెల్లి మూల వాగు వంతెన వద్ద వరద ప్రవాహానికి ప్రధాన రహదారి ధ్వంసమవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. ఒడ్డున ఉన్న కరెంటు పోల్ సైతం ప్రవాహంలో కొట్టుకుపోయింది. మండలంలోని కొండాపూర్ శివారులో పెంటివాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రధాన రహదారి కొట్టుకుపోయింది. మూల వాగు పరివాహక గ్రామాలు నిమ్మ పెల్లి- వట్టి మల్ల, వెంకట్రావుపేట- బావుసాయి పేట, మామిడిపల్లి - నిజామాబాద్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మూల వాగు వరద ప్రవాహానికి లో లెవెల్ వంతెనలన్నీ కొట్టుకుపోయాయి. దీంతో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. మామిడి పెల్లిలో మూలవాగు పక్కన ఉన్న పొలాలన్నీ నీటి మునిగాయి. అలాగే మండలంలోని ధర్మారంలో ఎర్రగుంట నిండిపోయి మత్తడి దుముకుతుంది.

**-కూలిన ఇల్లు....**

మండలంలోని మరిమడ్ల హైమద్ హుస్సేన్ పల్లికి చెందిన శనిగరపు లక్ష్మి కి చెందిన ఇల్లు రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి కూలిపోయింది. వర్షం ఇలాగే కొనసాగితే ఇల్లు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని లక్ష్మీ కుటుంబం వాపోయింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## భారీవర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య మల్లాపూర్**



మండల వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్ఐ పబ్బ.కిరణ్ కుమార్ సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరు నివాసం ఉండవద్దని వరద పరివాహ ప్రాంతాల్లో నీటిలోకి ఎవరు వెళ్లకూడదని తెలిపారు. మత్స్యకారులు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున ఎవరు తాకకూడదని అన్నారు. లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో 100డయల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## ఎస్.జి.ఎఫ్.గేమ్స్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి

**- రాష్ట్ర జిల్లా ఉన్నతాధికారులకు ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ వినతి**

**సూర్య, రాయికల్**

ప్రతీ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో,జిల్లా స్థాయి లలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం లో తెలుగు,హిందీ,ఉర్దూ భాషోపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రతీ సారీ ఇతర సబ్జెక్ట్ ల వారికంటే ,యస్.జి.టి. ల కంటే భాషోపాధ్యాయులకు తక్కువ అవకాశం కల్పించడం జరుగుచున్నది నాయకులు పేర్కొన్నారు.ప్రతిభ కలిగిన భాషోపాధ్యాయులు ఆత్మాభిమానం కోల్పోతున్నారని, నిరుత్సాహానికి గురవుతున్నారని ముఖ్యమంత్రి తెలుగు హిందీ ఉర్దూ భాషోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి దశాబ్ద కాలంగా సమస్యను పరిష్కరించి సంపూర్ణ న్యాయం చేసినట్లుగానే ఈ సంవత్సరము రాష్ట్ర , జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు -2024 ప్రకటించేటప్పుడు తెలుగు , హిందీ , ఉర్దూ భాషో పాధ్యాయులకు సమాన అవకాశం కల్పించి జిల్లా, రాష్ట్ర స్థాయి లలో అన్యా యం జరుగకుండా చూడగలరనీ, సబ్జెక్ట్ ల వారిగా అన్ని సబ్జెక్ట్ లలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ల ప్రదానోత్సవం ఖచ్చితంగా అమలు అయ్యేలా తగు చర్యలు గైకొని భాషోపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రతీ సంవ త్సరం మండల స్థాయి, ఎస్.జి.ఎఫ్. గేమ్స్ లో పాల్గొనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులందరికి మధ్యాహ్న భోజన వ్యవస్థ ఏర్పాటు చేయుటకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి,సి అండ్ డిఎస్ఈ, జిల్లా స్థాయి లో న్యాయం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి కి మేయిల్ ద్వారా వినతిపత్రం పంపినట్లు జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

## అన్ని హామీలను అమలు చేస్తాం

**సూర్య జమ్మికుంట**



బీఆర్ఎస్ చేస్తున్నటు ప్రచారాన్ని రైతులు నమ్మొద్దని, నియోజవర్గం లో ఉన్నటువంటి ప్రజలు కూడా నమ్మొద్దని,కాంగ్రెస్ నాయకులు కోరారు జమ్మికుంటలో జరిగిన సమావేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చినటు వంటి హామీలని నెర వేరుస్తుందని రుణమాఫీ కి సంబంధించి నటు వంటి రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు ఒక లక్ష తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయలు ఉన్నటు వంటి రైతాంగానికి రుణమాఫీ జరిగిందని రైతుల కుటుంబాల సంబంధించి కొంత ఇబ్బంది ఉన్నా వ్యవసాయ అధికారులు గ్రామాల్లోకి వచ్చి వారి వివరాలు తీసుకుని పరిష్కరిస్తున్నారని తెలిపారు టెక్నికల్ గా కొన్ని ఇష్యూస్ ఉన్న వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం కంకణ బద్దంగా ఉందని ఈ లోపు బిఆర్ఎస్ చెప్పిన మాటలు రైతులు నమ్మొద్దని. కోరారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటు వంటి అన్ని గ్యారెంటీ లనీ పథకాలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులు బిఆర్ఎస్ మాటలు నమ్మొద్దని అదే విధంగా పట్టణం లో మున్సిపాలిటీ లో గ్రామాల్లో ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు సమావేశంలో పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి సుంకరి రమేష్ ఎర్రం సతీష్ రెడ్డి బాలసాని రమేష్ ఇంగిలి రామారావు ఎండి సాయి భూషణ్ దేశిని కోటి కౌన్సిలర్లు శ్రీపతి నరేష్. దిడ్డి రాము. శ్రీహరి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి మానుపాటి. సూర్య పాతకాల అనిల్ . పంజాల అజయ్ .పాతకాల రమేష్. సతీష్ సుధాకర్ కమలాకర్ చుక్క రావు అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ సామజిక బాధ్యత కలిగి ఉండాలి

**సూర్య -కోరుట్ల**



ప్రతి ఒక్కరూ సామజిక బాధ్యత కలిగి ఉండి సమాజ సేవా చేయాలని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మా ఐ కేర్ కంటి ఆసుపత్రి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కంటి వైద్యుడు మహమ్మద్ ముబీన్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు నిండిన వారికీ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల జోడులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల మల్లి కార్జున్, ముజఫర్, విజయ్ పాటిల్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేత

**సూర్య ముస్తాబాద్**

పోతుగల్ గ్రామానికి చెందిన లచ్చిగారి హరిబాబు అనారోగ్య సమస్యతో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులూ పడుతున్నాడు.వెంటనే విషయం తెలుసుకున్న కేకే మహేందర్ రెడ్డి,అది శ్రీనివాస్,పొన్నం ప్రభాకర్ ల సహకారముతో రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి ఇప్పించడం జరిగింది.వీరికి కుటుంబ సభ్యులు, తోట ధర్మేందర్, జంగ రాజు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ వర్షం, స్థంభించిన జనజీవనం, పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

## - పలు ప్రాంతాల్లో నిలిచన రాకపోకలు - అప్రమత్తమైన అధికార యంత్రాంగం

**సూర్య జగిత్యాల**

అల్పపీడన ప్రభావంతో జగిత్యాల జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన జీవనం స్థంభించిపోయింది. ఆదివారం ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. వాగులు ప్రమాదకర స్థాయిలో ఉధృతంగా ప్రవహించి ఉప్పొంగుతున్నాయి. ఈ నేపథ్యంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రకటించారు. మరోవైపు ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. జిల్లాలోని మేడిపల్లి, కోరుట్ల మండలాల పరిధిలోని చెరువులు, లోతట్టు ప్రాంతాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని గోదావరి పరివాహక మండలాల్లో స్థానిక తహసీల్దార్లు, ఎస్ఐలు ప్రజలను అప్రమత్తం చేశారు. జిల్లాలోని వాగులు, చెరువులు ఉప్పొంగుతుండటంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద వరద ఉధృతి ఉండటంతో జిల్లా ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తున్నారు. భారీ వర్షాలకు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చిత్తడిగా మారిన మల్యాల–పెగడపల్లి రోడ్డుకు జిల్లా పోలీసు అధికారులు మరమ్మతులు చేయించి రాకపోకలను పున: ప్రారంభించారు.

**వెంకటాద్రి నగర్‌కు నిలిచిన రాకపోకలు**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లి శివారు వెంకటాద్రి నగర్ కాలనీ వంతెన మరోసారి నీటి మునిగింది. దీంతో రెండు వైపులా రాకపోకలు నిలిచిపోయాయి. ఉదయం పూట జగిత్యాలలో కురిసిన వర్షం వల్ల తహసిల్ చౌరస్తా వద్ద వరద నీరు రోడ్డుపై ప్రవహించింది. మురికి కాలువల నీరు, వరద నీరు తాహసిల్ చౌరస్తా సమీపంలో నీటి ఉధృతి మత్తడిని తలపించింది. జగిత్యాల ధర్మపురి ప్రధాన రహదారిపై అనంతారం వద్ద బ్రిడ్జిపై నుండి నీరు ప్రవహిస్తుండటంతో ఏ క్షణంలో అయినా రాకపోకలు నిలిచిపోనున్నాయి.

### అతి త్వరలో బ్రిడ్జీల నిర్మాణం చేపడుతాం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు వరదా కారణంగా కొనాపూర్ నుండి ఇతర గ్రామాలకు రాకపోకలకు ఆటంకం ఏర్పాడింది.
సమాచారం ను తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారులతో మాట్లాడారు వెంటనే కొనాపూర్, సంద్రాలపల్లి గ్రామాలకు బ్రిడ్జి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపెడుతాం అని గ్రామస్తులకు హామీ ఇచ్చార.అధికారులకు వర్షాలు తగ్గేదాకా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, తహసీల్దార్ బడే రాజమణి, ఎంపిడివో స్వరూప, యంపివో వాసవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి పర్లపల్లి ప్రసాద్,ముత్యం శంకర్,మాజీ సర్పంచ్ శంకర్, దుమాల నర్సయ్య, కొండూరి రాజేష్, పాశపు కిషన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, కోమిరే తిరుపతి,చొక్కాల నాగార్జున, వినోద్ రెడ్డి,విజయ్,మారు జనార్ధన్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు

**- కాలనీలు జలమయం**

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు గ్రామాల్లోని వాగులు చెరువులు పొంగిపొర్లుతున్నాయి రాయికల్ పట్టణంలోని పలు కాలానీలు జలమయం అయ్యాయి.ఆదివారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల రాయికల్ పట్టణంతోపాటు గ్రామాల్లో వీధుల గుండా వరద నీరు ప్రవాహంలో పారుతూ ఉంది దీంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. కాగా రాయికల్ మండలాన్ని కలుపుతూ వివిధ గ్రామాలలో ఇటిక్యాల, రామాజీపేట, మైతాపూర్, మూట పెల్లి, కొత్తపేట, ఆలూరు, సింగారావుపేట్, వీరాపూర్ తదితర గ్రామాలలోని రహదారి కల్వర్టుల పై నుండి వరద నీరు పొంగి పొర్లడంతో అధికారులు రాకపోకలు మూసి వేయించారు. దీంతో ఎక్కడి గ్రామాల ప్రజలు అక్కడే నిలిచిపోయారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎవరు బయటకు రావద్దని,అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని జిల్లా మండలాధికారులు ప్రజలకు సూచించారు.కాగా ఆలూరు గ్రామంలో కొంత మంది కూలీలు పొలం పనులకు వెళ్లి, వరద నీరు ఎక్కువ కావడంతో, ఇతర గ్రామంలో చిక్కుకోవడంతో ఆలూరు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా కూలీలను వరద నీటి నుండి గ్రామంలోకి తీసుకువచ్చారు. రాయికల్ పట్టణంలోని పలు వార్డులలో వరద నీరు ఇండ్లలోకి ప్రవేశించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల వ్యాప్తంగా రెవెన్యూ,పంచాయతీ,మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## అధిక వర్షాలతో అవస్థలు ఎన్నో

**సూర్య మేడిపల్లి**



గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మేడిపల్లి, బీమారం రెండు ఉమ్మడి మండలాలలోని కొన్ని గ్రామాల మధ్య ఆదివారం రోజు రాక పోకలు ఆగిపోయాయి.
మేడిపల్లి నుండి గోవిందారం గ్రామం వరకు డబల్ రోడ్డు పనులు28 కల్వర్టు లు,6స్లాబ్ లలో కొంతవరకు అసంపూర్తిగా పూర్తికాగ కల్వర్టు ల పైప్ లనుంది నీరు అధికంగా ప్రవహించటం తో కొన్ని కల్వర్టు ల ప్రాంతంలో మట్టి కొట్టుక పోయి రోడ్డు కుంగి పోయింది.అధిక వర్షాల తో వెంకట్రావ్ పేట్,రగోజీ పేట్ గ్రామాల మధ్య, కమ్మరిపేట్, వెంకట్రావ్ పేట్ గ్రామాల మధ్య,రాజలింగం పేట్ ఆమ్లెట్ గ్రామం రత్నాల పల్లె దేశాయిపేట గ్రామాల మధ్య వల్లంపల్లి కల్వకోట గ్రామాల మధ్య, కొండా పూర్, విలాయత్ బాద్ గ్రామాల మధ్య రోడ్ల పై అధిక నీటి ప్రవాహంతో గ్రామాల మధ్య రాక పోకలు ఆగిపోయాయి.మేడిపల్లి మండల కేంద్రము లోని కస్తూర్బా పాఠశాల ఆవరణ ప్రాంతం మొత్తం వర్షపు నీటితో ముని గిపోయి పాఠశాలలోని విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా మండలంలోని కొండాపూర్ గ్రామం చెరువు మత్తడి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ఆయన వెంట డీ పీ ఓ రఘువరన్,ఆర్ డీ ఆనంద్ కుమార్, తహసీల్దార్ వసంత,ఎంపిడిఓ పద్మజ,ఎంపీఓ నీరజ,కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇసాక్ లు ఉన్నారు.ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల ప్రజలు అత్యవసర పనులకు తప్ప ఎవ్వరూ ఇండ్ల నిండి బయటకు రావద్దని,వర్షాల కారణంగా ఏవిధమైన ఇబ్బంది తలెత్తిన తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నందు సంప్రదించాలని తహసీల్దార్ వసంత కోరారు.

### లోకమాత పోచమ్మ తల్లి ఆలయంలో

## వైభవంగా కుంకుమ పూజలు

**- ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని పురాణిపేట శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయ 62వ వార్షికోత్సవములో భాగముగా ఆదివారం కుంకుమ అర్చన వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్కీ డిప్ ద్వారా గెలిచిన భక్తులకు అమ్మవారీ శేష వస్త్రములు అంద జేయడం జరిగినది. ఆలయ కమిటీ సభ్యులు చైర్ పర్సన్ ను సన్మానించి అమ్మవారి ప్రసాదము అందజేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆశీస్సులతో జగిత్యాల పట్టణ ప్రజలు అందరు శుభిక్షముగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్ ములస్థం లలిత మునిందర్, ఆలయ కమిటి అధ్యక్షులు గాజుల రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

## రోడ్లపై నీరు నిలువకుండా కృషిచేసిన ఎస్ఐ నరేష్

**సూర్యమల్యాల**



మండలంలోని మల్యాల పెగడపల్లి ప్రధాన రహదారి తెగిపోవడంతో రాకపోకలకు తీవ్రం ఇబ్బందులు తలెత్తాయి అలాగేనూకపల్లి గొర్రెగుండం మల్యాల తదితర గ్రామాల్లో రోడ్లపై వస్తున్న నీటిని తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిన మల్యాల ఎస్సై నరేష్ అతి భారీ వర్షాలతో రోడ్ల వెంట కాలువలు చెట్ల కొమ్మలు అడ్డు రావడంతో స్పందించిన ఎస్సై నరేష్ స్థానికంగా ఉండే జెసిపి ఓనర్ల సహాయంతో వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టి నీటిని నిలువరించేందుకు కృషి చేశారు నూక పల్లి రామన్నపేట మార్గాల మధ్య సమస్య పరిష్కారానికి దగ్గర ఉండి పనులు చేయించారు కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సంస్కృతిపై దాడి చేస్తే ఊపేక్షించకూడదు

**- మహారాష్ట్ర మాజీ గవర్నర్ సాగర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు**

**సూర్య మెట్‌పల్లి**



భారత దేశ సంస్కృతి పై దాడి చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు అన్నారు. ఆదివారం సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన అహిల్య బాయి హెూల్కర్ త్రిశతాబ్ది వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల వివక్ష గూర్చి మూడు సంవత్సరాల క్రితమే మన దేశంలో బీజం పడిందని, కేవలం రాజ్యాంగం వల్ల దేశం ముందుకు వెళ్ళదని, కాలానుగుణంగా రాజ్యాంగాన్ని మార్చుకుంటూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్రాత్మకమైన భారత సంస్కృతిపై ఎవరు దాడి చేసినా మనం ఊపేక్షించకూడదని పిలుపునిచ్చారు. ప్రజల్ని నిరంతరం చైతన్యం చేసే ఇలాంటి సమతా కార్యక్రమాల్ని నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమం మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. మెట్‌పల్లి నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీ చేస్తే ఇక్కడి ప్రజలు తనను గుండెలకు హత్తుకుని గెలిపించి హెూమ్ మంత్రి స్థాయి కి ఎదిగించారని. తాను రాజకీయం లో ఎదగడానికి ఇక్కడి ప్రజల దీవెనలు కారణం అన్నారు. అంతకు ముందు పట్టణంలోని అంబేద్కర్ పార్కు లో అంబేద్కర్ విగ్రహానికి చెన్నమనేని పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సమ్మేళన సమితి కన్వీనర్ బెజ్జారపు మురళి, కో కన్వీనర్ పోహర్ తుకారాం, రాష్ట్ర మహిళా కన్వీనర్ కరెడ్ల రుక్మిణి, రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, డా. నరేష్ బాబు, వి. మోహన్ రావు, డా. వెంకట్ రెడ్డి, మర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### రుణమాఫీ విషయంలో రైతులు

## బీ ఆర్ ఎస్ పార్టీ, బీ జె పీ పార్టీల మాటలు నమ్మవద్దు

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడిపల్లి, బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు ఏనుగు రమేష్ రెడ్డి , సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు పాల్గొనీ మాట్లాడారు.రుణమాఫీ విషయంలో రైతులు బీ ఆర్ ఎస్ పార్టీ,బీ జె పీ పార్టీ ల నాయకుల అబద్ధపు మాటలను నమ్మి ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా వారు కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో నే రైతులకు మూడు విడతలుగా లక్ష,లక్షయాభై,రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత దేశంలో కాంగ్రెస్ పార్టీ లు దక్కిందని అన్నారు.పది సంవత్సరాల బీ ఆర్ ఎస్ పార్టీ పాలనలో రైతులకు ఎన్ని లక్షల రుణమాఫీ వర్తింప జేసిందో చెప్పాలని అన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ కి కానీ,బీ జె పీ పార్టీకి కానీ చిత్త శుద్ధి ఉంటే మాకు సలహాలు ఇవ్వాలని అన్నారు.చిన్న, చిన్న సాంకేతిక లోపాలతో తో రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని,వ్యవసాయాధికారి కార్యాలయంలో సాంకేతిక పొరపాట్లను సరిచేస్తున్నారని,రుణమాఫీ కానీ రైతులకు త్వరలో రుణమాఫీ జరుగుతుందని హామీ ఇచ్చారు.ఇది రైతు ప్రభుత్వం,రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెపురి నాగరాజు,శ్రీపతి దామోదర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,బీసీ సెల్ జనరల్ సెక్రటరీ మారిపెల్లి స్వామి గౌడ్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మ్యదారి లాజర్,సేవాదళ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,ఫిషర్ మెన్ ప్రెసిడెంట్ రమేష్,సీనియర్ నాయకులు కొండ్ర గంగాధర్,దాసరి శంకర్,ఉరుమడ్ల నర్సయ్య,ముస్కెం జలంధర్ గౌడ్, చాంద్ పాషా,రాజేంద్ర ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**- బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ చెందిన ప్రభుత్వ ఉద్యోగి కారోబారి మీర్జాంపేట గ్రామంలో విధులు ముగించుకొని కాల్వ శ్రీరాంపూర్ కు వస్తుండగా మార్గమధ్యలో కొత్తపల్లి గ్రామ శివారులో చెప్యాల పవన్ నక్కల వాగులో పడి గల్లంతు కాగా విషయం తెలుసుకున్న గౌరవ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆదివారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గల్లంతైన చెప్యాలా పవన్ కోసం రెస్క్యూ టీం ద్వారా గాలింపులు చేపట్టేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కాల్వ శ్రీరాంపూర్ లోని పవన్ ఇంటికి వచ్చి కుటుంబ



సభ్యులను ఓదార్చారు. పవన్ నక్కల వాగులో గల్లంత కావడం బాధాకరమని పవన్ కుటుంబానికి అండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్రంలో మరియు పెద్దపల్లి నియోకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసమైతే తప్ప బయటికి రాకూడదని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజలు పునరావాస కేంద్రాలలోకి వెళ్ళాలని వాటికి తగిన చర్యలు అధికారులు తీసుకోవాలని సూచనలు చేశారు. అలాగే వీది దీపాల స్థంబాల పట్ల, విద్యుత్ స్విచ్ బోర్డ్ల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే వెంట పెద్దపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజవేన సదయ్య, నాయకులు బంగారు రమేష్, మాదాసు సతీష్, అల్లం దేవేందర్, శివరామకృష్ణ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పోలీసు యంత్రాంగం ఉన్నారు.

## వర్షాల వేళ జాగ్రత్తగా ఉండండి

**- కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అను మల్ల చంద్ర మౌళి**

**సూర్య కొత్తపల్లి**



బీ వర్షాల వేళ ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అను మల్ల చంద్ర మౌళి తెలిపారు. ఉప్పొంగుతున్న వాగులు చెరువులు, కాలువలు జలపాతాల వద్దకు వెళ్ళవద్దని చెట్ల కింద శిథిలాల, భవనాల ,చెంత లోతట్టు ప్రాంతాలలో ఉండకూడదు అని వాహనాలు కండిషన్ వాటి గ్రిప్ చెక్ చేసుకోవాలని రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాన్ని పరిమిత వేగంతో నడపాలని తెలిపారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా..**

**సూర్య మెట్‌పల్లి:-**



రానున్న మూడు రోజులు అతి భారీ వర్షాలు ప్రస్తుతం కురు స్తున్న వర్షాల దృష్ట్యా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ప్రజలను కోరారు. వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండలాగా ఉన్నాయిూ కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటల వద్దకు పిల్లలు,యువత, జాలర్లు సెల్ఫీ. కొరకు, చేపలు పట్టడానికి గోదావరి, వాగులు చెరువుల వైపు వెళ్లవద్దని కోరారు. వర్షానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచి ంచారు. వర్షాల దృశ్య కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదని కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం.

**- కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




శాంతి భద్రతల పరిరక్షణే తమ ధ్యేయమని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు 24 గంటల పాటు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. మహిళా రక్షణ కోసం షీ టీంలు పనిచేస్తాయని, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకటేష్ కు సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్తు ఘాతంతో వృద్ధురాలి మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో కరెంట్ షాక్ తో వృద్ధురాలు ఆదివారం మృతి చెందింది. అంకం రాజమ్మ(65) గత కొన్ని సంవత్సరాలుగా తన చిన్న కొడుకుతో రాజాపూర్ గ్రామంలో నివాసం ఉంటుంది. ఉదయం 9:30 గంటల ప్రాంతంలో ఇంటి ముందు గల రేకుల షెడ్డులో బట్టలు ఆరవేస్తుండగా మీటర్ నుండి ఇంటిలోకి వెళ్లే వైరు ఫెయిల్ అయి ఇనుప రాడ్ వైపుకు రావడంతో, దానికి కట్టినటువంటి వైర్ కు కరెంటు పాస్ అవడంతో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. మృతురాలికి ముగ్గురు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతురాలి పెద్దకొడుకు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ పెట్టం.చంద్రకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నక్కల వాగులో మీర్జంపేట్ గ్రామపంచాయతీ కారోబార్ గల్లంతు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మల్యాల నుంచి మిర్జంపేట(కొత్తపల్లి) గ్రామానికి వెళ్లే మార్గంలో నక్కల వాగు గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తుంది.నక్కల వాగులో కారోబార్ ప్రభుత్వ ఉద్యోగి గల్లంతైన సంఘటన మండలంలోని మీర్జంపేట గ్రామ పరిధిలోని కొత్తపల్లిలో చోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన చెప్యాల పవన్ (22) మీర్జంపేట గ్రామపంచాయతీలో కారోబారుగా పనిచేస్తూ ఆదివారం ఉద్యోగరీత్యా వార్డుల విభజన సందర్భంగా మీర్జంపేట గ్రామమునకు వెళ్లి విధులు నిర్వహించి చెప్యాల పవన్ సాయంత్రం తన స్వగ్రామమైన కాల్వ శ్రీరాంపూర్ కు వస్తున్న సందర్భంగా మార్గమధ్యలో కొత్తపల్లి శివారులో నక్కల వాగు రోడ్డుపై పొంగి ప్రవహించడంతో దాటే క్రమంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం తోపాటు నీటిలో కొట్టుకపోయి గల్లంతయ్యాడు. సంఘటన స్థలానికి కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు ,కాల్వ శ్రీరాంపూర్ గ్రామస్తులు గల్లంతైన పవన్ కోసం గాలింపులు చేపట్టారు. చెప్యాల పవన్ తండ్రి చెప్యాల సదయ్య గ్రామ కార్యదర్శిగా పనిచేసి అనారోగ్యంతో మృతి చెందడంతో గత నాలుగు సంవత్సరాల క్రితం చెప్యాల పవన్ కు మీర్జంపేట గ్రామంలో కారోబార్ గా కొలువు వచ్చింది. పవన్ గల్లంతు కావడంతో అతని తల్లి స్వరూపతోపాటు కుటుంబ సభ్యుల రోదనల మిన్నంటాయి.

## కమాన్ పూర్ మండలంలో భారీ వర్షం.

**-రోడ్లపైకి ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు.**

**-గుండారం రిజర్వాయర్ లోకి భారీగా చేరిన వర్షపు నీరు.**

**-కమాన్ పూర్ మండలంలో 6.8 సెంటీమీటర్ల వర్షపాతం.**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. కాగా శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు 6.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే గుండారం రిజర్వాయర్ కు గౌరీ గుండం ద్వారా భారీగా వరద నీరు చేరడంతో రిజర్వాయర్ పూర్తి స్థాయిలో నీటిమట్టంతో కళకళలాడుతోంది. అలాగే కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుండి కమాన్ పూర్ వెళ్లే దారిలో కృష్ణం పల్లెలో ప్రధాన రహదారిపై సుమారు రెండు అడుగుల పై వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. గుండారం కిష్టం పల్లి తదితర గ్రామాల్లో వరద నీరు ఇండ్లలోకి చేరింది . గుండారం రిజర్వాయర్ నీటిమట్టం 12 అడుగులు కాగా అది పూర్తిస్థాయిలో నిండుకుండలా మారింది దీంతో మాట్లాడి నుండి నీరు బండలవాగులోకి చేరుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాత ఇండ్లలో ఉండకూడదని మండల తహసీల్దార్ ఆరిఫోద్దిన్ తెలిపారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలుపుతోంది. చాలా గ్రామాల్లో రోడ్లు బురదమయంగా మారాయి.

## భారీ వర్షానికి రాచపల్లికి రాకపోకలు బంద్

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామానికి ఆదివారం కురిసిన భారీ వర్షానికి నాగంపేట్ నుండి రాచపల్లికి వచ్చే దారిలో గల రెండు రోడ్డు డ్యామ్ లు భారీ నీటితో ప్రవహించడంతో రాకపోకలు స్తంభించి పోయాయి. ఈ గ్రామానికి వచ్చే దారిలో నాగంపేట సమీపంలో గల రోడ్డు డ్యామ్ పూర్తిగా మునిగిపోవడంతో పాటు విపరీతమైన నీటితో వాహనాలు కొట్టుకుపోయేంత ప్రవాహంతో భయానకంగా తయారైంది. ఈ రెండు రోడ్డు డ్యామ్ లు దాటితేనే రాచపల్లికి రాకపోకలు సాగుతాయి. అయితే గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ రెండు రోడ్డు డ్యామ్ లకు బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడంతో ఊరు జలదిగ్బంధమై రాకపోకలు స్తంభించి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నాగంపేట్ నుండి రాచపల్లి మధ్యలో గల ఈ రెండు రోడ్ డ్యామ్ లకు బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి ఆదుకోవాలని రాచపల్లి గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



నేను రాచపల్లి గ్రామంలో కిరాణా షాపును గత 20 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నాను. మేము ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకే చిల్లర సామాన్లు, కూరగాయల కొరకు జమ్మికుంట కు వెళ్లాల్సి వస్తుంది. వర్షాకాలంలో జమ్మికుంటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి కారణం రాచపల్లి నుండి నాగంపేట మీదుగా వెళ్లే మార్గంలో గల రెండు రోడ్డు డ్యామ్ లు వర్షాలకు భారీ నీటి ప్రవాహంతో దాటనీయకుండా చేస్తున్నాయి. అలాంటప్పుడు మేము ఎలా ఈ మార్గం గుండా వెళ్లి గ్రామ ప్రజలకు కావలసిన నిత్యావసర సరుకులను తీసుకురాగలం? ఇది పూర్తిగా గత పాలకుల నిర్లక్ష్యమే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ రెండు రోడ్డు ధ్యామ్ ల నిర్మాణ పనులు పూర్తయి రాచపల్లికి రాకపోకలు స్తంభించకుండా చేయాలని వేడుకుంటున్నాను.

**అరెల్లి మోహన్ కిరాణా షాప్ యజమాని. రాచపల్లి గ్రామస్తుడు**



## శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తిన అధికారులు

**సూర్య-గోదావరిఖని:**

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో ఇక్కడి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. అధికారులు ఆదివారం 20 గేట్లు ఎత్తి దిగువకు లక్ష 43 వేల 934 క్యూసెక్కుల నీరును వదులుతున్నారు. రాత్రి 8 గంటల సమయానికి ప్రాజెక్టులో 147 మీటర్ల ఎత్తులో నీరు నిల్వ ఉండగా, 17.8692 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి కడెం ప్రాజెక్టు నుండి 18,023 క్యూసెక్కులు, ఎగువ నుండి 1,02,744 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, నంది పంప్ హౌస్ కు 9,450 క్యూసెక్కుల నీరు, దిగువకు గేట్ల ద్వారా 1,34,180 క్యూసెక్కుల నీటిని అధికారులు వదులుతున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి సహాయక చర్యలు అవసరం ఉన్న వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## ముంచెత్తిన వాన..పొంగిన వాగు,వంకలు

**సూర్య మల్లాపూర్**



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. రేగుంట గ్రామ బ్రిడ్జ్ ని ఆనుకొని వాగు వరద ఉధృతంగా ప్రవహిస్తుంది. గొర్రెపల్లి చెరువు కట్ట గతంలో తెగిపోయిన విషయం తెలిసిందే కాగా మరమ్మత్తులు చేయకపోవడంతో మొస్తారు వర్షానికి కూడా రహదారి పై నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెరువులు, వంకలు నిండి వరద ప్రవాహానికి పంట పొలాలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. లోతట్టు ప్రాంత ప్రజల ఇళ్లల్లోకి నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలు అంటూ వాతావరణ శాఖ హెచ్చరించడంతో స్థానిక అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్నారు.